18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 26 మార్చి 2025 | పేజీలు 14

## ఎస్బీఐ ఏటీఎంలో విద్యుదాఘాతం

**అర్ధరాత్రి చెలరేగిన మంటలు**

**ఏటీఎం మిషన్లతో పాటు నాలుగు బైకులు దగ్ధం**

**మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది**

రాయదుర్గం, మేజర్ న్యూస్:

రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డు, నీలకంఠేశ్వర స్వామి దేవాలయం ఎదురుగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్బీహెచ్ ఏటీఎం కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఏసీ గ్యాస్ పేలడంతో ఏటీఎంలో భారీగా మంటలు చెలరేగాయి. అర్ధరాత్రి కావడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరుగలేదు. సమీపంలో ఉన్న ప్రజలు మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించినా అదుపు కాలేదు. విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా



స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే ఏటీఎం మిషన్లు పూర్తిగా కాలిపోయాయి. ఏటీఎం కేంద్రం పక్కనే ఉన్న షాపులకు కూడా మంటలు వ్యాపించడంతో అర్బన్ సీఐ జయానాయక్ ఆ షాపు యజమానులను రప్పించి, షాప్ లను పరిశీలించారు. అయితే ఏటీఎంలలో ఎంత నగదు ఉందనేది బ్యాంకు అధికారులు గోప్యంగా ఉంచారు.

మిగతా 3లో

కోర్టు ఆర్డర్స్‌లో ఉన్నదేంటి అక్కడ జరిగిందేంటి?

ఒప్పంద బాణం 106 (2), 119(2) భయం గుప్పెట్లో బాధితులు

ఇది కళ్యాణదుర్గం రోడ్డులో భ"కాసు"రుల జంతర్ జూ" మంతర్

## పోలీస్, రెవెన్యూ వలయంగా..

# చితక్కొట్టి నేలమట్టం!




ప్రస్తుత జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్స్ లో ఉన్నది ఏంటి అక్కడ జరిగింది ఏంటి? ఇదిగో స్పష్టంగా సివిల్ కోర్టులో షూట్ పెండింగ్లో ఉన్న వారి జోలికి వెళ్ళవద్దు అంటూ...

03

- జనాన్ని కొట్టిన రౌడీ మూకలు ఏ పార్టీ వారు?
- సర్వే నంబర్ 106(1)లోనీ 68 సెంట్లు ఆ బలమైన శక్తికేనా?
- కోర్టు తీర్పులో ఆక్రమణదారులు 7మంది అయితే పలువురిపై ప్రతాపం
- తొలగింపు సమయంలో అధికారులు ప్రదర్శించిన సీసీ కెమెరాలు ఎక్కడ?
- బాధితులకు అండగా నిలిచిన విశ్రాంత జడ్జి, విశ్రాంత ఆర్డీవోను పక్కకు తోసేసీ అవమానం

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

ఊహలకు అందని రీతిలో ఊపిరి పోయేంత చందంగా న్యాయస్థాన తీర్పునే మార్చేసి అటు పోలీస్ ఇటు రెవెన్యూ అధికారులు అటు ఇటు కాక మధ్యలో రౌడీ మూకలు ఉన్నఫలంగా ఉరుములు మెరుపులు పడినట్లు భూకంపం వచ్చినట్లుగా వారందరినీ నడిపించిందా ఆ బలమైన శక్తి? అందులో ఒప్పంద బాణమే అస్త్రంగా కోర్టు ఆర్డర్స్ లో ఉన్న దానికి విరుద్ధంగా తనకు లభించే సర్వే నంబర్ 106(1)లోని 68 సెంట్లు రాబోతోందన్న ఆనందంతో కోర్టు తీర్పులో ఆక్రమణ దారులు ఏడు



మంది అయితే స్థానికంగా 40 యేళ్లుగా ఉన్న వారందరిపై ప్రతాపం చూపి ఆఖరికి అండగా నిలిచిన విశ్రాంత జడ్జి, విశ్రాంత ఆర్డీవోను సైతం పక్కకు తోసేసి అవమానం చేసిన ఉదాంతం అనంతనగరంలోని కళ్యాణదుర్గం రోడ్డు రాజా హోటల్ ఎదురుగా జరిగిన సంఘటన. అత్యంత విశ్వసనీయ వర్గాలు అందించిన సమాచారం మేరకు ఇదంతా భ "కాసురుల జంతర్ జూ మంతర్ అని తెలిసింది. **మేజర్ న్యూస్** కు అందిన ఆ అసలు వివరాల్లోకి వెళ్తే.....

**02,03 హై కోర్ట్ ఆదేశాల్లోనూ స్పష్టంగా అదే విషయం సివిల్ కోర్టులో షూట్ పెండింగ్లో ఉన్న వారి జోలికి వెళ్లొద్దు అంటూ..**



## ఈ విధులు నాకొద్దు బాబోయ్..

- **సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉన్నతాధికారి పదవి ముళ్ళ కిరీటంతో సమానం**
- **ఇక్కడ మందులు లేవు వైద్యులు రారు..**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి డిప్యూటీ సూపరింటెండెంట్ పోస్ట్ నాకొద్దు బాబోయ్ అన్న తీరుగా వ్యవహారం కొనసాగుతోందని ప్రస్తుతం డిప్యూటీ సూపరింటెండెంట్ గా వ్యవహరిస్తున్న వారు విధుల నుంచి తాను తప్పుకునేందుకు సిద్ధంగా ఉన్నానని అక్కడి వైద్యులలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కేవలం మాటలలో మాత్రమే సూపర్ ఉందని ఇక్కడ అన్ని సమస్యలతో సతమతం అయ్యే దౌర్భాగ్యం ఎవరికి రాకూడదని దీంతో సదరు ఉన్నతాధికారిని తన విధుల నుంచి తొలగేందుకు పెద్ద ఎత్తున వ్యూహాలను సిద్ధం చేస్తున్నట్లు అక్కడి వైద్యులే పెద్ద ఎత్తున

మిగతా 03

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంలో అడుగడుగునా 'కమీషన్ల' దందా యథేచ్ఛగా నడుస్తోంది. అక్రమ కట్టాడాలపై ఆయన 'కన్ను' పడితే.. ఇక.. అనధికారికంగా 'పన్ను' పడినట్లే... ఇదేం రూల్! అని ఆశ్చర్యపోకండి. మీరు విన్నది.. 'పచ్చ నోట్ల' సాక్షిగా నిజమే. పుట్టపర్తిలోని ప్రధాన వీధులు మొదలుకొని... చిన్నచిన్న సందుల్లో సైతం ఆయన ప్రతి రోజూ మార్నింగ్.. ఈవెనింగ్ 'వాక్' చేస్తుంటారు. అక్రమ కట్టడాలను నిశితంగా 'వాచ్' చేస్తుంటారు. అలాగని.. అక్రమ కట్టడాలపై కొరడా ఝుళిపించేం దుకు కాదండోయ్... నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాల యాజమానులతో నిర్దాక్షిణ్యంగా 'వసూళ్లు' చేసేందుకు! అలా.. వాకింగ్ చేసిన మరుసటి రోజే.. ఆయా స్థలాల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేస్తుంటారు.




# 'కమీషన్ల' కమిషనర్

02

## మాజీ మంత్రి 'పల్లె' అండతో పుట్టపర్తిలో నిలువు దోపిడీ

లక్షలాది రూపాయలు కూటమి నేతలకు లంచమిచ్చి... పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ పదవి దక్కించుకున్న బొజ్జా ప్రహ్లాదకు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అండదండలు పుష్కలంగా ఉన్నట్లు పుట్టపర్తిలో పెద్ద టాక్ నడుస్తోంది. కమిషనర్ రోజువారి అక్రమ సంపాదనలో సగభాగం మాజీ మంత్రికి కూడా మధ్యవర్తులైన కొందరు కూటమినేతల ద్వారా అందుతున్నట్లు పక్కా సమాచారం. లంచమిచ్చి కమిషనర్ పదవి దక్కించుకున్న.. ప్రహ్లాద పనితీరుపై చాలా సందర్భాల్లో జిల్లా కలెక్టర్ కూడా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే రాజకీయ అండదండలు ఉండడంతో కమిషనర్ పై చర్యలు తీసుకోవడానికి జిల్లా ఉన్నతాధికారులు వెనకాడుతున్నట్లు సమాచారం.

- ఆధ్యాత్మిక కేంద్రంలో అడుగడుగునా వసూళ్లు
- ఆరు మూరల హెూటళ్ళూ అడ్డంగా టార్గెట్
- అక్రమ కట్టడాలే ఆదాయ వనరులు
- పైపైన నోటీసులు.. లోలోపల బేరసారాలు
- రూ. 10 వేల నుంచి.. 10 లక్షల దాకా డిమాండ్
- పుట్టపర్తిలో 'ప్రహ్లాదుడి' కాసుల దందా
- మాజీ మంత్రికి తెలీకుండా ఏమీ జరగవన్న విమర్శలు
- ఇష్టపడి పోస్టింగ్ ఇప్పించినోళ్లకే చుక్కలు

**ఇలా..** ఆయన.. 'ఆరు వందల కోట్ల' బిల్డర్లనూ వదలరు. 'ఆరు మూరల' హెూటళ్లను వదలరు. ప్రభుత్వానికి వెళ్లాల్సిన 'పన్ను'లతో ఆయనకు అసలు పనే లేదు. ప్రతిరోజు తన జేబులోకి ఎంత వెళ్ళిందనేదే ఆయనకు బాగా గుర్తుంటుంది. ఇలా... తన 'లెక్క' పక్కాగా ఉంటే.. అలాంటి ఫైళ్లను మాత్రమే ఆయన నిముషాల్లో క్లియర్ చేసేస్తారు. లేదంటే ఆయా స్థలాల ఓనర్లకు మొదట 'నోటీసుల' రూపంలో క్లారిటీ ఇస్తారు. ఈ రకంగా తమకు పైపైన మాత్రమే నోటీసులిచ్చి... లోలోపల మాత్రం 'బేరసారాల'కు దిగుతున్నట్లు డజన్ల కొద్దీ బాధితులు 'మేజర్ న్యూస్' తో వాపోయారు. బాధ్యతలు చేపట్టిన ఐదు నెలల్లోనే 'ప్రహ్లాదుడు' అనే పవిత్రమైన తన పేరును 'పుట్టపర్తి డ్రైనేజీ కంపు'లో కలిపేసుకుంటున్న మునిసిపల్ కమిషనర్ అక్రమ వసూళ్ల దందాపై 'మేజర్ న్యూస్' ఇన్వెస్టిగేషన్ స్టోరీ...

■ శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్

## బాల్యవివాహాల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం..

### మండల వైద్యాధికారి గౌతమి



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని, స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మంగళవారం పాఠశాల విద్యార్థునుల కు లింగ వివక్షత, బాల్యవివాహాల నిరోధక చట్టంపై, ప్రాథమిక వైద్యాధికారి గౌతమి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని ద్రోణ హత్యలు చేసిన వారిపై పిసిపి ఎన్డి యాక్ట్ చట్టం ప్రకారము మూడు సంవత్సరములు జైలు శిక్ష, రు.10000, జరిమానా విధించబ డును అదేవిధంగా బాలవివాహములు నిషేధించడంలో గ్రామ కమిటీలు వివాహ నిశ్చితార్థం ముందే పోలీస్ స్టేషన్ లకు ఫిర్యాదు చేయవలెను ఈ కార్యక్రమము నకు హెల్త్ ఎడ్యుకేటర్,సి,వెంకటేష్, సిహెచ్ఓ, లోకనాథ్, పీహెచ్ఎన్, అరుణ కుమారి, ఎంపిహెచ్ ఎస్, విశ్వనాథ్ మరియు, కృష్ణమోహన్, ఏఎన్ఎం, సావిత్రి, హెచ్ఎం, సుంకన్న, విద్యార్థనులు, పాల్గొన్నారు.

## అక్రమ చౌక ధాన్యపు బియ్యం పై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్** : మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కుంటి మారమ్మ గుడి వద్ద మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ అధికారుల ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక బొలెరో వాహనంలో అక్రమ చౌకదానపు బియ్యం 65 ప్లాస్టిక్ బ్యాగుల పిడిఎస్ బియ్యం, తరలిస్తుండగా అవి సుమారు 32 క్వింటాళ్లు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ చౌక ధాన్యపు అక్రమ బియ్యం అంతా హీరేహాళ్ పరిసర గ్రామాల చుట్టుపక్కల పిడిఎస్ రైస్ ను కొనుగోలు చేసి, కర్ణాటక రాష్ట్రంలోనే చెలికెర పట్టణం లో అమ్మడానికి పోతుండగా పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. సురేష్, రఫీక్, టిప్పుసుల్తన్, ప్రతీక్ ల పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## పప్పు శనగ రూ.5,560ల మద్దతు ధరతో కొనుగోలు

### - మండల వ్యవసాయ అధికారి శుభకర్



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : రైతులు పండించిన పప్పుశనగ రూ.5,560ల ప్రభుత్వ మద్దతు ధరతో ఏపీ మార్క్ పేడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్నట్లు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. మండలంలోని లత్తవరం రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం ఏవో శుభకర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బహిరంగ మార్కెట్లో ధరలు తగ్గడంతో ప్రభుత్వం పప్పుశనగకు రూ.5,560ల మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ఆధార్, పట్టాదారు పుస్తకం, మొబైల్ నెంబర్ తో రైతు సేవా కేంద్రాల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పప్పు సెనగ కొనుగోలు కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి భరత్, గ్రామ ఉద్యాన సహాయకులు గోపాల్ నాయక్ రైతులు పాల్గొన్నారు.

## బాట సుంకలమ్మ అలయంలో ప్రత్యేక పూజలు



**గుత్తి, మేజర్ న్యూస్** : మండలంలోని కరిడికొండ పంచాయతీ బాచుపల్లి గ్రామ సమీంలోని 66వ జాతీయ రహదారి ప్రక్కన వేలసిన బాటసుంకలమ్మ అలయం నందు టిడిపి గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాముడూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు నారాయణ స్వామి దేవర అహ్వానం మేరకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలతో అయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ దేవర కార్యక్రమానికి విచ్చేశారు. విచ్చేసిన అయనకు కార్యనిర్వాహకులు నారాయణ స్వామి, స్థానిక టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి అలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, సర్పంచ్ లింగమయ్య, ప్రతాప్, మాజీ సర్పంచ్ వేంకటరాముడు, నరసింహలతో పాటు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'కమీషన్ల' కమిషనర్..

▸▸ మొదటి పేజీ తరువాయి

### ఆరు నెలల్లో... అరబై లక్షలు?

'ఇంటి పన్ను కట్టకపోతే ఇళ్లు జప్తు చేస్తాం' అంటూ ఇళ్ల యజమానులకు నోటీసులు జారీ చేసిన మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద ప్రజలకు మౌళిక సౌకర్యాలు కల్పించడంలో మాత్రం పూర్తిగా విఫలమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆయన అవినీతి బాగోతం ప్రస్తుతం పుట్టపర్తి లో హాట్ టాపిక్‌గా మారింది. ఆయన విధుల్లో చేరి ఆరు నెలలు కూడా కాలేదు.. వచ్చిన వారానికే అక్రమ సంపాదనకు బాగా అలవాటుపడ్డారు. 'మేజర్ న్యూస్' కు అందిన అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కమిషనర్ ప్రహ్లాద కేవలం 6 నెలలు కూడా గడవకముందే దాదాపు అక్షరాల.. రూ. 60 లక్షలు అక్రమంగా అర్జించినట్లు కొందరు మునిసిపల్ సిబ్బందే బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

### అక్రమ వసూళ్లకు 'నేరుగా' రంగంలోకి..

సహజంగా ఏ శాఖలో అయినా అధికారులు.. లంచం వసూళ్లకు క్రింది స్థాయి సిబ్బందిని పంపి సెటిల్మెంట్లు చేస్తారు. కానీ పుట్టపర్తిలో మాత్రం ఏకంగా కమిషనరే నేరుగా రంగంలోకి దిగడం ఆశ్చర్యం కలిగిస్తోంది. సగటు ప్రజలైనా.. ప్రతిపక్ష నేతలైనా... చివరికి అధికార కూటమి నాయకులైనా... కమిషనర్‌కు కప్పం కట్టాల్సిందే. పైకి చూడ్డానికేమో ఆయన చాలా సాఫ్ట్. లోపల కథ మాత్రం అవినీతి అనకొండ. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా కొత్త నిర్మాణాలు ప్రారంభించారని తెలిస్తే... గద్దలా ఆయన వేగంగా అక్కడ వాలిపోతాడు. నిబంధనల పేరుతో యజమానులను భయభ్రాంతులకు గురిచేసి చేతికి దొరికినంత లాగేసుకుంటాడు. సమస్య తానే సృష్టిస్తాడు. బేరమూ తనే మాట్లాడతాడు. ఇది 'డీల్' చేసే స్టైల్. ఎవరైనా కొత్తగా ఇల్లు కట్టుకుంటూ ఉంటే.. అక్కడికి ముందుగా తన కార్యాలయ సిబ్బందిని పంపించి పనులు ఆపేయిస్తాడు. ఆ వెనుకే.. తను దగ్గరలో ఆటోలో కూర్చుని అక్కడ పరిస్థితి ఎలా ఉందో గమనిస్తాడు. ఇలా ఓసారి అమాయకుడైన ఓ ఇంటి యజమానిని మున్సిపల్ సిబ్బంది బెదిరిస్తుంటే.. జనసేన పార్టీ రాష్ట్రస్థాయి నాయకుడు ఒకరు అక్కడికి వచ్చారు. స్పాట్ నుంచి మున్సిపల్ కమిషనర్ కు కాల్ చేయగా.. ఇదిగో ఇక్కడే ఉన్నా... అంటూ ఆ పక్కనే ఆటోలో నుంచి దిగడం గమనార్హం. అప్పట్లో జనసేన నేత కమిషనర్ ప్రహ్లాదకు పబ్లిక్ గా బుద్ధి చెప్పడం చర్చనీయాంశమైంది.

### రోజుకు 'లక్ష' రానిదే ఆయన నిద్రపోడు..

ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం తాను నిద్రపోడు. అధికారులను నిద్రపోనివ్వడు.. అని పేరు తెచ్చుకున్నారు. అయితే పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద మాత్రం రోజుకు లంచం కింద లక్ష రూపాయలు సంపాదించనిదే నిద్రపోడని పట్టణవాసులు ఏ(జో)కుతున్నారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న ఓ అపార్ట్మెంట్ బిల్డర్లతో ఒకరితో రూ. 90 వేలు, మరొకరితో రూ. 40 వేలు వసూలు చేసినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. సున్నాన్నే బ్లీచింగ్ పౌడర్ గా మార్చి లక్షలాది రూపాయల దొంగ బిల్లులు చేయించడంలో కమిషనర్ సిద్ధహస్తుడని సాక్షాత్తు కార్యాలయ సిబ్బంది చెబుతుండడం గమనార్హం. ఇంటి ముందు చెత్త వేయకుండా చేసేందుకు ఓ యజమానితో ప్రహ్లాద రూ. 10 వేలు లంచం తీసుకున్న విషయం పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా బహిర్గతమైంది. చిన్నచిన్న హోటళ్ల వారితో కూడా నిబంధనల పేరిట రూ. 10వేలు, పెద్ద పెద్ద బిల్డర్ల వద్ద రూ. 10 లక్షల దాకా బహిరంగంగా డిమాండ్ చేస్తున్నట్లు (పేర్లు బయటకు చెప్పడానికి భయపడుతున్న) కొందరు బాధితులు 'మేజర్ న్యూస్' తో పేర్కొన్నారు. ఆఖరుకు తన కార్యాలయంలో పనిచేసే ఓ మహిళా ఉద్యోగినితో చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేయడానికి రూ. 20 వేలు లంచం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ ఉద్యోగిని భర్త విశ్రాంత ఆర్మీ ఉద్యోగి కావడంతో ఆయనతో మిలటరీ మందు కూడా తెప్పించుకుంటున్నట్లు సమాచారం. ప్రహ్లాద ఎక్కడ పనిచేసినా.. 'మనీ.. మందు.. మగువ' తప్పనిసరిగా ఉండాల్సిందేనని ఆయన వ్యవహారాలను దగ్గరగా చూసినవారు చెబుతున్నారు. ఇంతవరకు దాదాపు 8 మంది కమిషనర్లను చూశాం కానీ.. ఇంత లంచగొండి.. శాడిస్ట్ కమిషనర్ ను తమ సర్వీసులో చూడలేదని.. కొందరు మునిసిపల్ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. కమిషనర్ అక్రమాలను ప్రశ్నించే సిబ్బందిని అనేక విధాల వేధిస్తున్నారని పలువురు బాధితులు చెబుతున్నారు. 'పాపం చాలా మంచోడులే...' అని ముందు నుంచి కమిషనర్ కు మద్దతుగా నిలిచిన కొంతమంది కూటమి నేతలను కూడా కమిషనర్ ప్రహ్లాద ముప్ప తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తున్నట్లు బాధితులే స్వయానా వాపోతున్నారు. ఇటీవల స్టేట్ బ్యాంక్ ఎదురుగా (ఓ డాక్టర్ నిర్వహిస్తున్న హాస్పిటల్ పైన) ల్యాబ్ నిర్వాహకునితో రూ. 10 వేలు తీసుకున్నట్లు తెలిసింది. మరో అపార్ట్మెంట్ యజమానితో రూ. 60 వేలు వసూలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. కమిషనర్ తో పాటు ఇద్దరు కార్యాలయంలో పనిచేసే ఆర్.ఐ లు కూడా లంచాల పేరిట నిలువు దోపిడీ చేస్తున్నట్లు బాధితులు వాపోయారు.



ఇది ఏడాదికాలంగా అద్దె చెల్లించని పెద్ద బజారు సచివాలయం

## ఏడు సచివాలయాలకు అద్దె బకాయిలు నిజమే:

**- బొజ్జా ప్రహ్లాద, మున్సిపల్ కమిషనర్, పుట్టపర్తి**

పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో మొత్తం ఏడు సచివాలయ భవనాలకు ఏడాదిగా బకాయిలు ఉండడం వాస్తవమే. నేను ఇక్కడ బాధ్యతలు చేపట్టి ఐదు నెలలు దాటింది. గతంలో ఉన్నవారు చెల్లించలేదు. ప్రస్తుతం నేను అద్దె చెల్లించే ప్రక్రియకు శ్రీకారం చుట్టాను. ఇక అక్రమ సంపాదన, బలవంతపు వసూళ్ల విషయంలో నాపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం. ఇళ్ల నిర్మాణాల అనుమతులకు ఏ ఫైలు ప్రత్యక్షంగా నా వద్దకు రాదు. టౌన్ ప్లానింగ్ సెక్రటరీ.. ఇలా వివిధ దశలు ఉంటాయి. అవన్నీ దాటిన తర్వాతే నా వద్దకు ఫైల్ వస్తుంది. నేరుగా నేను ఏదీ చేయడానికి వీల్లేదు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే తప్పకుండా చర్యలు తీసుకుంటా. పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నా. నాపై ఆరోపణలు అర్థరహితం.

### ఏడాదిగా అద్దె ఇవ్వకుండా మహిళలకు బెదిరింపులు

పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని పెద్ద బజారులో గల ఓ అపార్ట్మెంట్లో ఇంటిని సచివాలయ నిర్వహణ నిమిత్తం అధికారులు అద్దెకు తీసుకున్నారు. అయితే ప్రతి నెల సక్రమంగా తమకు అద్దె చెల్లించడం లేదని, ఏడాదికాలంగా తనకు అద్దె డబ్బులు ఇవ్వకుండా కమిషనర్ ప్రహ్లాద ఇబ్బంది పెడుతున్నాడని ఇంటి మహిళా యజమాని కన్నీటి పర్యంతమయ్యారు. తాను చిన్న టిఫిన్ హోటల్ పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకుంటు న్నానని, నెలకు రూ. 7వేల ప్రకారం సంవత్సరానికి దాదాపు రూ. 85 వేల అద్దె తనకు ఇవ్వాల్సి ఉందన్నారు. చాలాసార్లు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి అడిగితే.. ఏవో కారణాలు చెప్పి నెలల తరబడి తిప్పుకుంటున్నారన్నారు. చివరకు అద్దె చెల్లించాల్సిం దేనని మున్సిపల్ ఆఫీసులో గట్టిగా అడిగినందుకు కమిషనర్ తన సిబ్బందితో తన హోటల్ దగ్గరికి వచ్చి.. 'నువ్వు ప్లాస్టిక్ కవర్లు అమ్ముతున్నావు.. రోడ్డు కు అడ్డంగా పాత్రలు పెడుతున్నావ్.. ఇక్కడ హోట ల్ నడపడానికి వీల్లేదు' అంటూ ఫోటోలు తీసుకుని హోటల్ సీజ్ చేస్తానంటూ కమిషనర్ తనను బెదిరించాడని మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.

### ప్రహ్లాదుని 'చిలక్కొట్టుడు'... జనం 'చితక్కొట్టుడు'....

మొదట ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగంలో చేరిన ప్రహ్లాద వ్యవహారం తరచూ వివాదాస్పదం అవుతూనే ఉన్నట్లు కొన్ని సంఘటనలు రుజువు చేస్తున్నాయి. కదిరిలో ఆయన శానిటరీ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న సమయంలో... ఓ మహిళ పారిశుద్ధ్య కార్మికురాలు తనకు ఆరోగ్యం బాలేకపోవడంతో పనికి తన కుమార్తెను పంపించారు. ఆ అమ్మాయిపై కన్నేసి లైంగికంగా వేధించడంతో స్థానికులు ప్రహ్లాదను చెట్టుకు కట్టేసి చితగ్గొట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఇలాంటి 'చిలక్కొట్టుడు.. చితక్కొట్టుడు' బాగోతాల వల్ల ఆయనకు ప్రమోషన్ ఆగిపోయినట్లు కొందరు తన సహోద్యుగులే చెబుతున్నారు. అంతేకాదు... ఓసారి ఆయన లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కినట్లు సమాచారం. కదిరిలో తోపుడుబండ్ల వ్యాపారులు, హోటళ్ల నిర్వాహకులను డబ్బుల కోసం విపరీతంగా వేధించినట్లు స్థానికులు చెబుతున్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

**వజ్రకరూర్, మేజర్ న్యూస్** : బడి పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప సూచి ంచారు. మంగళవారం మండలంలోని కొనకొండ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ తిమ్మప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని పరిశీలించారు. నిర్దేశిత మెనూ మేరకు తయారైన చిత్రాన్నం, వేరుశనక్కాయల చట్నీ, గుడ్డు కూర నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రికార్డులను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి బియ్యం, చిక్కి, కోడిగుడ్ల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రేపటి నుంచి మార్చి 26, 27వ తేదీలలో రెండు రోజులపాటు జరిగే



తెలుగు, గణితం 3, 4, 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తరల్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే తుది స్థాయి పరీక్షలను సక్రమంగా నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలని పాఠశాల ఉపాధ్యాయులను ఎంఈఓ తిమ్మప్ప కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఫయాజున్నీషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ కు దూరంగా ఉండండి

- యువత చక్కని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు...
- కుటుంబాలను కబలిస్తున్న బెట్టింగ్ భూతం
- తల్లిదండ్రుల ఆశయాలను నాశనం చేయొద్దు..
- క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- శింగనమల సీఐ కౌలుట్లయ్య



గార్లదిన్నె మజర్ న్యూస్ : ఐపీఎల్ 2025 క్రికెట్ మ్యాచ్లను ఆసరాగా తీసుకొని, అమాయక ప్రజలను, యువకులను టార్గెట్ గా చేసుకొని ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చనే ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ ఎంతోమంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్న క్రికెట్ బెట్టింగ్ అంతం చేయడానికి సిద్ధంగా ఉందని శింగనమల సీఐ కౌలుట్లయ్య అన్నారు. ఇటీవల బెట్టింగ్ యాప్స్ వలన చాలామంది ఈజీ మనీకి అలవాటు పడి పెట్టుబడి పెడుతూ చివరికి అప్పుల ఊబిలో కురిగిపోతూ ఆర్థికంగా నాశనం నాశనం అవ్వడమే కాక తీవ్ర మానసికతో ఆత్మహత్యల కు పాల్పడుతున్నారు. కనుక ఎవరూ కూడా కష్టపడకుండా వచ్చే నగదుకు ఆశపడి బెట్టింగ్ రాయుళ్ల చేతుల్లో చిక్కుకోవద్దని, మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని... శ్రమించేదే శాశ్వత సంపాదన న్నారు. మీ పిల్లలు స్నేహితులు బెట్టింగ్ వైపు మొగ్గుచూపితే వారికి అవగాహన కల్పించండి. మీ కుటుంబాన్ని భవిష్యత్తుని కాపాడుకోవడానికి బెట్టింగ్లకు వీలైనంత దూరంగా ఉండి మీ భవిష్యత్తును కాపాడుకోవాలని అన్నారు. ప్రజలను మోసం చేసే వారిని ఉపేక్షించమని క్రికెట్ బెట్టింగ్ నిర్వహించిన ప్రోత్సహించిన వారిపై ఆంధ్రప్రదేశ్ జూదం చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. యువత ఈ మాయలో పడకుండా తల్లిదండ్రుల ఆశయాలు నాశనం చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలని సిఐ కౌలుట్లయ్య అన్నారు.

## పోలీస్,రెవెన్యూ వలయంగా...
# చితక్కొట్టి నేలమట్టం!!

మొదటి పేజీ తరువాయి

అనంతరం రూరల్ పరిధిలోని ఏ నారాయణపురం మేజర్ పంచాయతీ కళ్యాణదుర్గం రోడ్డులో సర్వే నంబర్ 106(1) లో 68 సెంట్లు, 106 (2) లో 16 సెంట్లు, సర్వేనెంబర్ 119(2 )లో 1.05 ఎకరాలు అనంతపురం మున్సిపల్ లిమిట్స్ లో ఉన్న భూమి తనదేనని జి ఎల్ నరసింహయ్య,జి. కాంతారావు అనే వ్యక్తులు అనంతపురం ల్యాండ్ గ్రబ్బింగ్ కోర్టు నందు పట్నం చంద్రమౌళేశ్వర్ రావు ఇతరుల పైన ల్యాండ్ గ్రబ్బింగ్ ఓపి 120/1983 అను కేసు వేసి సదరు భూమి తమదేనని, ఆ కేసులోని ప్రతివాదులు ఆక్రమించుకున్నారని విచారణ జరిపి దురాక్రమణదారులను సదరు భూమి నుండి ఖాళీ చేయించి ఇవ్వాలని కేసు వేసినారు. సదరు కేసులో 16-04-1990 తేదీ నాడే కోర్టు తీర్పు ఇచ్చినది. ఆ తీర్పు నందు ఆ కేసులోని ఒకటి నుంచి ఏడు మంది ప్రతివాదులు మాత్రమే ఆక్రమణదారులు గా నిర్ధారించి వారిని సదరు భూమి నుండి ఖాళీ చేయించాల్సిందిగా ఆర్డీవోకి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అప్పట్లోనే అనగా 1991 లోనే జిల్లా కలెక్టర్ గౌతమి డబ్ల్యూ పి నెంబర్ 7840/2021 వేసిన కౌంటర్ లో వివరంగా ఏపీ హైకోర్టు వారికి హైకోర్టు చెప్పిన మేరకు భూ యజమానులకు భూమిని స్వాధీనం చేసినట్లు తెలియజేశారు. అయితే ఆ విషయాలన్ని మభ్యపెట్టిన వారసులుగా చెప్పుకునే శ్రావణ్ కుమార్, హరి ప్రసాద్, మరొకరు డబ్ల్యూ పి నెంబర్ 7840/2021 హైకోర్టు తెలిపిన భూమిని తీర్పు ప్రకారం తమకు స్వాధీనం చేయలేదని సదరు హైకోర్టును కూడా తప్పు ద్రోవ పట్టించి అనుచర గణం, ఆ బలమైన శక్తి అండదండలతో కోర్టులో సివిల్ షూట్ నడుస్తున్న వారిపై కూడా దాడి చేయించి వారి మానప్రాణలతో చెలగాటమాడమే కాకుండా తీవ్రంగా అందరి సమక్షంలో అవమానం చేయడంపై పలువురు స్థానికులు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు.లిపోలీస్ రెవెన్యూ వలయంగా.... చితక్కొట్టి నేలమట్టంలి ఆ ప్రదేశంలో ఆ బలమైన శక్తి భూ యాజమానులుగా చెప్పుకునే వారితో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగానే నేడు సరికొత్తగా ఆ ఎకరాల భూమంతా మీ పరం చేస్తాము అని హామీ ఇచ్చి వందల మంది స్థానికులను సైతం బాధితులుగా భయం గుప్పెట్లో పడేసిందని తెలిసింది. పక్కాగా జిల్లా కలెక్టర్,హైకోర్టు ఆదేశాలను ధిక్కరించి అక్కడ ఓ రావణ కష్టం నడిచింది అని , ఆ బలమైన శక్తి అండదండలతోనే ఇదంతా సాగిందని ప్రస్తుతం అనంతనగరంలో ఎటు చూసినా ఓ పెద్ద చర్చ నడుస్తుంది. ఆ మరిన్ని వివరాలను ఆ ప్రదేశంలో జరుగుతున్న దారుణాలను మేజర్ న్యూస్ నేటి దినపత్రిక సూర్య మరో కథనంలో పాఠకులకు కూటమి ప్రభుత్వ పెద్దలకు వివరించేలా ప్రయత్నాలు చేసి బాధితులకు అండగా నిలుస్తామని సవినయంగా తెలియజేస్తున్నాము.



సర్వం కోల్పోయి బిక్కుబిక్కుమంటున్న బాధితులు

## దుద్దేకుంట, కోనంపల్లి గ్రామాల మధ్య ఎలుగుబంటి హల్చల్



బెలుగుప్ప, మేజర్ న్యూస్: మండల పరిధిలోని దుద్దేకుంట, కోనం పల్లి గ్రామాల మధ్య ఎలుగుబంటి ప్రధాన రోడ్డు మీద పోవడం గమనించిన రైతులు, దుద్దేకుంట, కోనంపల్లి రైతులు మాట్లాడుతూ తోటల్లో ఒంటరిగా పని చేసుకుంటూ ఉంటామని ఇలా ఎలుగుబంట్లు రైతుల పొలాల్లో వచ్చి దాడులు చేస్తే ప్రమాదాలు చోటు చేసుకుంటాయని కావున ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోని ఎలుగ బంట్ల బారి నుంచి కాపాడాలని విన్నవించుకున్నారు.

## పోలేపల్లిలో విస్తృతంగా కార్డెన్ సెర్చ్ ...



రామగిరి మేజర్ న్యూస్: మండలంలోని పోలేపల్లి గ్రామంలో మంగళవారం జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్ తనిఖీలు నిర్వహించామని రామగిరి సీఐ శ్రీధర్ తెలిపారు. రామగిరి సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున కార్డెన్ సర్చ్ నిర్వహించారు. గ్రామంలో పోలీసులతో కలిసి ఇరు పార్టీల నాయకులు ఇళ్లల్లో సోదాలు చేశారు .గడ్డివాముల్లోనూ ,పొలాల్లోనూ సోదాలు నిర్వహించారు. గ్రామాలలో ప్రశాంతత ఉండాలని ఎలాంటి కక్షలు, కార్పన్యాలు పెట్టుకోవద్దని ప్రశాంత జీవనం కొనసాగించాలని ప్రజలకు సీఐ శ్రీధర్ సూచించారు. ఏ చిన్న గొడవ జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే పోలేపల్లి గ్రామపంచాయతీ టిడిపి నాయకుడు ప్రభాకర్ గృహం నందు ఉదయం 6 గంటల ప్రాంతంలో పోలీస్ సిబ్బంది సోదాలు నిర్వహించారు.

## సర్వ ఏకాదశి సందర్భంగా శివుడికి ప్రత్యేక పూజలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కసాపురం రోడ్డులోని భవాని గుడి వెనక భాగాన కాలనీలో నాగ మునీశ్వరుడి ఆలయంలో మంగళవారం సర్వ ఏకాదశి సందర్భంగా పాల్గొన మాసం చైత్రమాసం ప్రారంభం సందర్భంగా ఆలయంలోని నాగ ముని ఈశ్వరుడికి, విఘ్నేశ్వరుడికి, సుబ్రహ్మణ్యస్వామికి, నందీశ్వరుడికి బజరంగ్ దల్, విశ్వ హిందూ పరిషత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయం వద్ద ఉన్న రావి చెట్టు వద్ద పూజలు చేసి ప్రాంగణం కళకళలాడింది. ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ భక్తులు కాలనీవాసులు అనంతరం శివనామస్మరణతో ఆలయం వద్ద మార్మోగింది. ఈ సందర్భంగా బజరంగ్ దల్ రాష్ట్ర కో కన్వీనర్ కసాపురం రవి మాట్లాడుతూ కసాపురం రోడ్ లోని నాగ మునీశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఆలయం ప్రతిరోజు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వడ్డే రమేష్, పట్టణ కార్యదర్శి రాజు, బిజెపి నాయకులు కేశవ, విశ్వ హిందూ పరిషత్ మండల కార్యదర్శి బిందు, దుర్గా వాహిని సంయోజక్ ప్రమీల, దుర్గా వాహిని సహ సంయోజక్ అశ్విని, విశ్వహిందూ పరిషత్ సభ్యులు కడిమెల్ల మునిరాజు, వెంకట రాఘవేంద్ర, సుందర్, ఆలయ నిర్వాహకులు బోయ వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఆవులన్న గ్రామంలో యువతి అదృశ్యం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అవులన్న గ్రామం నుండి యువతి అదృష్టమైనట్లు తండ్రి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివా తెలిపారు.

# ఈ విధులు నాకొద్దు బాబోయ్..

మొదటి పేజీ తరువాయి

గుసగుసలాడుతున్నారు. ఎందుకిలా జరిగింది అంటే ఇక్కడ పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉన్నాయని విధులలో వైద్యులు ఉండరు సరైన వైద్యం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మందులు కూడా అందుబాటులో లేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది దీంతో విధులు నిర్వహించమని వైద్యులకు చెబితే వారు తిరగబడడం ఇష్టానుసారంగా వ్యవహరించడం లెక్కలేని తనంతో వ్యవహరించడం కారణంగా ఈ ఉన్నతాధికారి వ్యవహారం తనకెందుకు అంటూ తప్పుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనీసం తమ పని తాము చేసుకునేందుకు కూడా పూర్తిస్థాయిలో స్వేచ్ఛ లేని పరిస్థితి నెలకొందని యజమాయిషి చేస్తే వారు ఇష్టానుసారంగా వ్యవహరించి ఆసుపత్రిని అభాసుపాలు చేస్తున్నారం టూ దీంతో ఈ విధులు నిర్వహించే కంటే తప్పుకోవడమే ఉత్తమం అంటూ అక్కడి ఉద్యోగులలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతుంది. ఇటీవల జరిగిన మాటల యుద్ధాలు మందులు లేని వ్యవహారాలు తదితర అంశాలను ఆధారంగా చేసుకుని కేవలం నామమాత్రంగా వ్యవహరించే వారినే పూర్తిస్థాయి లో కొనసాగించే దిశగా చర్యలు చేపట్టాలని ఉద్దేశంతో తనకొద్దు బాబోయ్ అనే తీరుగా వ్యవహరిస్తున్నట్లు పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉన్నతాధికారి వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## నిరుపేదలకు రంజాన్ తోఫా పంపిణీ

### ఆర్గనైజేషన్ సేవలను కొనియాడిన సీఐ, మున్సిపల్ కమిషనర్




రాయదుర్గం, మేజర్ న్యూస్: పవి త్ర రంజాన్ పండుగను పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా అందరూ సంతోషంగా జరుపుకో వాలనే తలంపుతో యువత రంజాన్ తోఫా పంపిణీ అందజేయడం అభినందనీయమని అర్బన్ సీఐ జయానాయక్, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి అన్నారు. పట్టణం లోని మక్కామస్జిద్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సిద్ధం చేసిన నిత్యావసర సరుకులను వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజా న్ పండుగను పురస్కరించుకుని గత ఐదేళ్లుగా నిరుపేదలకు నిత్యావసర కిట్లు పంపిణీ చేసి, అందరితో సమానంగా పండుగ చేసుకునేలా యువత సహకారం అందిస్తున్నా రన్నారు. అలాగే ఈ పండుగకు కావాల్సిన నిత్యావసర సరుకులు 400 కిట్లు పంపిణీ చేయడం ఆషామాషీ కాదన్నారు. యువతలో సామాజిక స్పృహ ఉంటేనే ఇలాంటి సేవా కార్యక్రమాలు సాధ్యం అవుతా యని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, యువత పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేసుకోండి

### కూడేరు అనంత గ్రామీణ బ్యాంక్ మేనేజర్



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రం లోని అనంత గ్రామీణ బ్యాంక్ కూడేరు శాఖ, వ్యవసాయ రుణాలురైతులు రెన్యువల్ చేసుకోవాలని అనంత గ్రామీణ బ్యాంక్ మేనేజర్ పత్రిక ప్రకటన మంగళవారం విడుదల చేశారు. అంతర్గంగా గ్రామం రైతులు 1 ఏప్రిల్ 2025 నుండి 4 ఏప్రిల్2025 వరకు. అరువుకూరు 07,08 తారీకులలో, ఇప్పేరు10,11 తారీకులలో, కదరకుంట 15,16 తారీకులలో, కమ్మూ రు 17,18,19, తారీకులలో, కరుట్లపల్లి 21, 22,23 తారీకులలో,కూడేరు 24 నుండి 28. తారీకు వరకు, ముద్దలాపురం 29, 30 తేదీలలో, పి నాగిరెడ్డిపల్లి మే 2,3 తారీకులలో, సింగంపల్లి మే 5 వ తారీకులలో ఆయా గ్రామాల రైతులు రెన్యూవల్ చేసుకోవాలని తెలిపారు, రైతులు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్, లేటెస్ట్ వన్ బి అడంగల్, భూమి పాసు బుక్కు, వెంట తీసుకుని రావలెను అని తెలిపారు,

## ఎస్బీఐ ఏటీఎంలో విద్యుదాఘాతం..

మొదటి పేజీ తరువాయి



ఈ మంటల్లో నాలుగు ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలి బూడిద కావడంతో పాటు పక్క షాపుల్లోకి కొంతమేర మంటలు వ్యాపించడం వల్ల రూ.8 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు షాపు యజమానులు తెలిపారు. ఏది ఏమైనా ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే స్పందించిన పోలీసులు, మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బందిని పట్టణ ప్రజలు కొనియాడారు.

## క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ మందులకు లొంగని చేయవ్యాధి సోకి దీర్ఘకాల చికిత్స తర్వాత కోలుకున్న బాలలు 18 ఏళ్లలోపు వారి వివరాలను మరింత పకడ్బందీగా నమోదు చేయాలని డాక్టర్లు సూచిస్తున్నారు. క్షయ వ్యాధిని నయం చేయడానికి ఉపయోగించే రీఫాంపిసిన్, ఐసోనియా జిడ్ మందులు మొదటి శ్రేణికి చెందినవి. ఇవి రెండు లేదా వాటిలో ఒకటి పని చేయకపోతే ఆ క్షయను మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ (ఎండిఆర్) టీబీగా వర్గీకరిస్తారు. అప్పుడు రెండో శ్రేణి మందులను చికిత్సకు ఉపయోగిస్తారుఅన్నారు. మొదటి రెండు శ్రేణుల మందులు పనిచేయకపోతే దాన్ని ఎక్స్ డి ఆర్ టిబీగా పరిగణిస్తారు. ఎండిఆర్, టీబీ ని నయం చేయడానికి 16 నెలలు పడుతుంది. ఎక్స్ డి ఆర్ టిబి చికిత్సకు 27 నెలల వరకు పట్టవచ్చు. వైద్యుడు చెప్పినంత కాలం మందులను క్రమం తప్పకుండా వాడితే ఆరు నెలలలోనే క్షయ వ్యాధి నయమవుతుందన్నారు. అలా కాకుండా నిర్లక్ష్యం చేస్తే ఎండిఆర్, ఎక్స్ డి ఆర్, టిబి కేసులు తక్కువేనని అధ్యయనాలు తెలిపాయి. బాలలు టీనేజర్లకు ఒకవేళ ఎక్స్ డి ఆర్, టిబి సోకిన 90 శాతం కేసులను విజయవంతంగా నయం చేయగలుగుతున్నారన్నారు. ఎండిఆర్ సోకిన టీనేజర్లు యువకులు ప్రతి నలుగురిలో ముగ్గురు 16 నెలలలోనే సరైన మందులతో పూర్తిగా కోలుకుంటున్నారు. ఇలాంటి కేసులను వివరంగా తెలుసుకొని నమోదు చేయాల్సి ఉందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డాక్టర్ హర్షవర్ధన్, సిస్టర్ సిద్దేశ్వరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప పాఠశాలను సందర్శించిన విర్బ్యాక్ కంపెనీ ప్రతినిధులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అనే కార్యక్రమంలో భాగంగా విర్ బ్యాక్ అనే వెటర్నరీ మందుల కంపెనీ ప్రతినిధులు బెలుగుప్ప మండల పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి ఏరియా మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ బెలుగుప్ప ఉన్నత పాఠశాలకు ఫర్నిచర్ అందించాలనుకున్నామని అందులో భాగంగానే సర్వే చేసి ఈ రిపోర్టును కంపెనీకి సమర్పిస్తామని ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ మండల విద్యాధికారి మల్లారెడ్డి తెలియజేశారు. రవికుమార్ పాఠశాల గదులు పరిశీలించారు. మండల విద్యాధికారి మల్లారెడ్డి మాట్లాడుతూ పరీక్షలు 31వ తేదీన ముగుస్తాయని తర్వాత వారి ఫర్నిచర్ వాళ్ళకి ఇవ్వవలసి ఉంటుందని కనుక కంపెనీ ప్రతినిధులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఫర్నిచర్ సరఫరా చేయవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విర్ బ్యాక్ కంపెనీ మెడికల్ రిప్రజెంటేటివ్ సునీల్ కుమార్, ఎంఈఓ మల్లారెడ్డి, హెడ్మాస్టర్ వెంకటప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 31 న శ్రీ సుంకులమ్మ దేవత రథోత్సవం

### దేవాలయ కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పొట్టిపాడు గ్రామంలో వెలసిన శ్రీ సుంకులమ్మ దేవత రథోత్సవం విశ్వా వసు నామ సంవత్సరం చైత్ర శుద్ధ విదియ మార్చి 31వ తేదీ సోమవారం జరగనున్నట్లు దేవాలయ కార్యనిర్మాణ అధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. మంగళవారం



దేవాలయ కార్య నిర్వహణ అధికారి రథోత్సవ వివరాలను వెల్లడించారు. 2025 మార్చి 31 వ తేదీ సోమవారం అర్చకులు కె. మనోహర్ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనము, అమ్మవారి మూల విగ్రహములకు స్త్రీ సూక్తముచే పంచామృత అభిషేకము, కలశ స్థాపన, రథ హోమం, బలి, పూర్ణాహుతి, మధ్యాహ్నం 12 గంటలకు మడుగు తేరు, తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఉండునని చెప్పారు. రథోత్సవం పురస్కరించుకొని భక్తులకు ఎం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన వితరణ జరుగునని తెలిపారు. గ్రామ పెద్దలు, భక్తులతో కలసి సాయంత్రం నిర్దేశిత సమయం 5 గంటల నుంచి 7 గంటల వరకు అమ్మవారి రథోత్సవం అత్యంత వైభవంగా జరుగునని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని దేవాలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల కృష్ణయ్య కోరుతున్నట్లు తెలిపారు.







## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

**పుట్లూరు, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం లోని ఎల్లుట్ల, జంగంరెడ్డిపేట, మడ్డిపల్లి, కుమ్మనమల,రంగినేపల్లి గ్రామాలలో ఈదురు గాలులకు, అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి, మొక్కజొన్న పంట పొలాలను అధికారులతో కలిసి నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పట్ల, వ్యవసాయ రంగం పట్ల ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు, సంబంధిత అధికారులతో సమీక్ష జరిపి, పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందించేందుకు నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా నష్టపోయిన ప్రతి రైతు పేర్లు నమోదు చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధికారులకు సూచించారు. అధికారులు ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా నష్టపోయిన ప్రతి రైతు పొలాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని కోరారు. ఇదే సందర్భంలో చేతికొచ్చిన పంటలు నేలకొరిగి నష్టం జరగడంతో రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారని. కానీ కొంతమంది రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు.రైతులకు అండగా ఉండి భరోసాను నింపి,రైతు సంక్షేమం కొరకు పాటుపడేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.




## అసలు వారసులకు ఎగనామం...

- కోర్టులో ఉన్న వివాదాస్పద సర్వేనెంబర్ 26-1 లోని 65 సెంట్ల భూమి అక్రమ రిజిస్ట్రేషన్...
- జాయింట్ వన్ రమణారావుతో వారసుల వాగ్వివాదం...
- సబ్ రిజిస్టర్ శ్రీరాం నాయక్ వివరణ కోరిన స్పెషల్ బ్రాంచ్ పోలీసులు...
- క్యాన్సిల్ చేశామంటూ నిసిగ్గుగా లేకుండా అబద్దాలు...
- డిఐజి.. పుట్టపర్తి డిఆర్ కనుసన్నల్లోనే నడిచిన వ్యవహారం...
- రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల మెడకు చుట్టుకుంటున్న 65 సెంట్ల వ్యవహారం

**అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో ఆరితేరిన సికే పల్లి సబ్ రిజిస్టర్ శ్రీరామ్ నాయక్, జాయింట్ వన్ రమణ రావు లు ఇద్దరు ఒక్కటై ధర్మవరం మండలం పోతుల నాగేపల్లి పంచాయతీలోని సర్వే నంబర్ 26-1 లో 20, 25, 20 మొత్తం 65 సెంట్ల భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారం రచ్చకెక్కింది. కోర్టులో ఉన్న వివాదాస్పదమైన ఈ భూమిని వన్ బి అడంగల్ లేకపోయినా.. లింక్ డాక్యుమెంట్ లేకపోయినా... పంచాయతీ కార్యదర్శి ప్రలోభ పెట్టి తప్పుడు రసీదు ద్వారా అసలు వారసులకు కాకుండా ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. విషయం తెలుసుకున్న అసలు వారసులు ధర్మవరంలోని జాయింట్ వన్ రమణారావు గదికి వెళ్లి వాగ్వివాదానికి దిగారు. దీంతో చేసేదేమీ లేక క్యాన్సిల్ చేస్తానంటూ చెప్పుకొచ్చినట్లు తెలిసింది.**

**చెన్నెకొత్తపల్లి, మేజర్ న్యూస్**

### సబ్ రిజిస్టర్ శ్రీరామ్ నాయక్ వివరణ కోరిన స్పెషల్ బ్రాంచ్ పోలీసులు... క్యాన్సిల్ చేశామంటూ నిసిగ్గుగా అబద్దాలు..

ధర్మవరం మండలం పోతుల నాగేపల్లి పంచాయతీ సర్వేనెంబర్ 26-1 లోని 65 సెంట్ల భూమి ధర్మవరం కోర్టులోను, ఆర్డీవో కోర్టులోను ఉంది. జాయింట్ కలెక్టర్ కూడా అసలు వారసులుకే హక్కు ఉన్నట్లు ఉత్తర్వులు ఇచ్చారు. అయినా ఇవేవీ ఖాతర్ చేయని సబ్ రిజిస్టర్ శ్రీరాం నాయక్, జాయింట్ వన్ రమణారావు ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారు. రిజిస్ట్రేషన్ శాఖలో ఉన్న ఎనీ వేర్ సౌలోభ్యాన్ని దుర్వినియోగం చేస్తూ.. రమణారావు అనంతపురం అర్బన్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైజ్ చేయగా... ధర్మవరం మండలానికి చెందిన భూమిని సికేపల్లి రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ శ్రీ రామ్ నాయక్ రిజిస్ట్రేషన్ చేసి... ఔరా... రామ రామ... రమణ రమణ... అనిపించుకుంటున్నారు. విషయం కాస్త మరింత వివాదాస్పదం కావడంతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు సబ్ రిజిస్టర్ శ్రీరామ్ నాయక్ తో వివరణ తీసుకున్నట్లు తెలిసింది. లేదు ఆ పట్టాను క్యాన్సిల్ చేశామని నిసిగ్గుగా లేకుండా అబద్దాలు చెప్పినట్లు సమాచారం. అయితే ఇప్పటికీ ఆ పట్టాను ఎవరు క్యాన్సిల్ చేయకపోవడం గమనార్హం.

### డి ఐ జి.. పుట్టపర్తి డిఆర్ కనుసనల్లోనే వ్యవహారం..

రోజులు గడిచే కొద్దీ శృతి మించి పాకాన పడుతున్న సర్వేనెంబర్ 26-1 లోని 65 సెంట్ల భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌లో మరో కొత్త కోణం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇంతవరకు సికేపల్లి సబ్ రిజిస్టర్ శ్రీరాం నాయక్, అనంతపురం జాయింట్ వన్ రమణారావు సంయుక్త ఆధ్వర్యంలో ఈ అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని అందరూ అనుకున్నారు. అయితే భారీ మొత్తంలో చేతులు మారడంతో రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి, పుట్టపర్తి డిఆర్ కనుసన్నల్లోనే ఈ వ్యవహారం నడిచినట్లు రిజిస్ట్రేషన్ శాఖ వర్గాలే బాహాటంగా అంటున్నాయి.

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ..
## 108 మంది రైతులకు ఉగాది పురస్కారాలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న 108 మంది రైతులు మంగళవారం పుట్టపర్తి నందు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ఉగాది పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు,ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ సావల దేవదత్, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, వ్యవసాయ శిక్షణ నిపుణులు బసంపల్లి నాగరాజు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.రైతులకు ప్రకృతి వ్యవసాయం, గో ఆధారిత వ్యవసాయం, గోశాల నిర్వహణపై మార్గదర్శకత్వం అందిస్తున్న నిపుణులను ప్రత్యేకంగా సన్మానించారు. బీజేపీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి కి కూడా ఉగాది పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమం రైతుల లో ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి ని మరింత పెంచి,ఆరోగ్యకరమైన,పర్యావరణ అనుకూలమైన వ్యవసాయ విధానాలు ప్రోత్సహించడానికి దోహద పడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర, మేజర్ న్యూస్: కలియుగ వైకుంఠ దేవుడుఅయినా శ్రీ వెంకటేశ్వర స్వామిని మంగళవారం శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు కుమారుడితో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం ఇచ్చి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. అనంతరం స్వామివారి దేవస్థానంలో నిర్వహించిన కోయిల్ ఆల్వార్ మంజనం సేవా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

## ఆలూరు కోన బ్రహ్మోత్సవాలు అద్భుతంగా నిర్వహిద్దాం

**– బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన జెసి ప్రభాకర్ రెడ్డి**



తాడిపత్రి మేజర్ న్యూస్: ఆలూరు కోన బ్రహ్మోత్సవాలు అద్భుతంగా నిర్వహిద్దామని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అని పేర్కొన్నారు.తాడిపత్రి మండలంలోని ఆలూరు కోన క్షేత్రంలో శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 6 నుంచి 14 వరకు 9 రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో ఆలూరు కోన క్షేత్రంలో నిర్వహించే బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను సోమవారం ఆవిష్కరించారు. మాజీ మంత్రి జెసి దివాకర్ రెడ్డి చేతుల మీదగా కూడా బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ముందుగా ఆలయ అర్చకులు వేదమంత్రోచరణ మధ్యవారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఈవో రామాంజనేయు లు, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు తిరుపాల్ రెడ్డి, చంద్రమోహన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు తప్పనిసరిగా విశిష్ట గుర్తింపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి : ఏవో



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలోని వ్యవసాయ భూమి, పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్ ను చేయించుకోవాలని ఏవో జే శశికళ తెలియజేశారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలంలోని పలు గ్రామాల రైతు భరోసా కేంద్రాలను ఆమె తనిఖీ చేసి విశిష్ట గుర్తింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో విశిష్ట రిజిస్ట్రేషన్ లో ఎదురవుతున్న సమస్యలను రైతులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏవో శశికళ మాట్లాడుతూ అనంతపురం రూరల్ మండలంలో రైతులు 9061 మంది రైతులు ఉన్నారని, ఇప్పటివరకు 3006 మంది రైతులు మాత్రమే విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఇంకా దాదాపు 6వేల మంది రైతులు విశిష్ట గుర్తింపును నమోదు చేసుకోలేదని, ప్రభుత్వ ఆదేశాల మేరకు తప్పనిసరిగా రైతులు తమ గ్రామాల్లోని రైతు సేవ కేంద్రంలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్ తొందరగా చేసుకోవాలని ఏవో తెలియజేశారు.

## ఉచిత వినికిడి మిషన్ల పంపిణీ..




రామగిరి మేజర్ న్యూస్: మంగళవారం దీన్ దయాల్ శ్రావణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రామగిరి మండలం ,ఆత్మకూరు మండలం వినికిడి లోపం ఉన్న 27 మందికి వినికిడి మిషన్లు పంపిణీ చేయడం జరిగింది .అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి వారు నిర్వహిస్తున్న వినికిడి లోపం గల వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా వినికిడి మిషన్లు పంపిణీ చేశారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, కనగానపల్లి మండల మహిళ కమిటీ కార్యదర్శి అరుణ పాల్గొన్నారు.

# దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్ర గ్రామిగా తీర్చిదిద్దే శక్తి యువతదే

**– జీతం గురించి ఆలోచన చేయకుండా మొదటి అడుగు వేయాలి**

**– మెగా జాబ్ మేళాలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ – జాబ్ మేళాకు విశేష స్పందన**

**– బ్లూ మూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్ ను అభినందించిన ఎమ్మెల్యే కందికుంట**







కదిరి, మేజర్ న్యూస్ : ప్రపంచంలో దేశాన్ని అగ్రగామిగా నిలపాలంటే యువతే కీలక పాత్ర అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణ సమీపంలోని అనంతపురం రోడ్డులో ఉన్న బ్లూ మూన్ డిగ్రీ కళాశాల నందు ఏపీ రాష్ట్ర సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేశారు. ఈ జాబ్ మేళాను ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభించారు. జాబ్ మేళా పాల్గొన్న నిరుద్యోగులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యో గులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 25 కంపెనీ ల ప్రతినిధులు పాల్గొన్నారు. జాబ్ మేళాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఇంటర్వ్యూలలో పాల్గొన్నారన్నారు. యువనేత, మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రంలో భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే విధంగా ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం బ్లూ మూన్ విద్యాసంస్థల చైర్మన్ మంచి శివశంకర్ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు దృశ్యాలువ కప్పి, జ్ఞాపికను అందజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కదిరి ఆర్డిఓ వివిఎస్ శర్మ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, సిల్క్ డెవలప్మెంట్ జిల్లా అధికారి హరికృష్ణ కంపెనీ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

# లైంగిక వేధింపులపై అప్రమత్తంగా ఉండాలి

**– మహిళలు శక్తివంతులుగా ఎదగాలి – అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితాలక్ష్మీ హారిక కోట**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : లైంగిక వేధింపుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి లలితాలక్ష్మీ హారిక కోట సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో తల్లులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో లైంగిక వేధింపులు, బాల్యవివాహాల నిరోధంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయమూర్తితో పాటు మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఆడపిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా మంచి స్పర్శ, చెడు స్పర్శలపై ఆడపిల్లలకు సరైన అవగాహన కల్పించాలన్నారు. లైంగిక వేధింపులకు గురి చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఇలాంటి విషయాల్లో దాపురికాలు లేకుండా పిల్లలు తెలియజేసే విధంగా చూడాలన్నారు. అదే విధంగా రాజ్యాంగం నిర్దేశించిన వయసు మేరకే తల్లిదండ్రులు అమ్మాయిలకు వివాహాలు చేయాలని సూచించారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించి సమాజాభివృద్ధికి కూడా దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ శ్రీధర్, మున్సిపల్ ఆడిటింగ్ అధికారి శోభన్ రెడ్డి, న్యాయవాదులు రవిచంద్ర, మురళి, ఉదయ్ సింహారెడ్డి, ఈశ్వరప్ప, అనిల్ కుమార్, లోక్ అదాలత్ సిబ్బంది శారద, టిఎల్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు విజయలక్ష్మి, నళినాక్షి, సిఓలు నాగేశ్వరి, పరంజ్యోతి, వరలక్ష్మి, గంగ రత్న, తౌసిఫ్అలీ ఖాన్, ఇబ్రహీం ఖాన్ పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన
## ఆక్సిజన్ వాల్వ్ మరమ్మతులు




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,: నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆక్సీజన్ వాల్వ్ మరమ్మతుకు గురవడంతో నిర్లక్ష్యం వహించిన అధికారులు నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను ప్రచురించడంతో స్పందించారు. దీంతో సంబంధిత బయో మెడికల్ ఇంజనీర్ గురు బసవ మంగళవారం టెక్నీషియన్ తో కలిసి మరమ్మతు చేయించారు. ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## ఆధార్ క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**– కక్కలపల్లి పంచాయతీ సెక్రెటరీ యూ. హిదయాతుల్లా**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆధార్ లో మార్పులు, చేర్పులు కొత్త కార్డుల నమోదుకు కక్కలపల్లి పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఆధార్ క్యాంప్ నిర్వ హించడం జరుగుతుందని, పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని పంచాయతీ కార్యదర్శి యూ. హిదయాతుల్లా తెలియజేశారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ప్రారంభమైన ప్రత్యేక ఆధార్ క్యాంపును సర్పంచ్ కిష్టయ్య పంచాయతీ కార్యదర్శి హిదయాతుల్లా పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధార్ వివరాలు అప్డేట్ కోసం ప్రజల ఇబ్బందులు తలెత్తకుండా గ్రామపంచాయతీలకే ప్రత్యేక సిబ్బందిని పంపి క్యాంపులు ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని, ప్రజలు తప్పనిసరిగా ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి, సర్పంచు తెలియజేశారు.

## పేకాట స్థావరంపై దాడి నలుగురు అరెస్ట్

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్ రెడ్డి పల్లి గ్రామ శివారులో పేకాడుతున్న నలుగురిని ఎస్సై గోపి సిబ్బందితో కలిసి మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. రాబడిన సమాచారం మేరకు గ్రామ శివారులో పేకాడుతున్న వారిపై దాడి చేసి వారి వద్ద నుంచి రూ. 8150 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఓబులేసు, కిరణ్ కుమార్ రెడ్డి, వెంకటేష్, అంజి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## రూ.60.60లక్షలకు పలికిన దిన వారపు సంత వేలం



ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం మున్సిపాలిటీ పరిదిలో మార్కెట్ దిన వారపు సంత, జంతువధశాలకు బహిరంగ వేలం నిర్వహించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రమోద్ కుమార్ అధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. దినవారపుసంతకు గత ఏడాది రూ.60.50 లక్షలు ఉండగా ప్రసు తం ఆదినారాయణమ్మ, వై.రాజులు పోటీపడగా ఆదినారాయణమ్మ రూ.60.60లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నారు. అదేవిధంగా జంతువధశాలకు గత ఏడాది రూ.1.15లక్ష ఉండగా ప్రస్తుతం ఓలేటిమురళీకృష్ణ, రవీంద్రలు పోటీపడగా ఓలేటిమురళికృష్ణ రూ.1.21 లక్షకు దక్కించుకున్నారు.దీంతో దినవారపుసంతకు గత ఏడాదిని పోలిస్తే రూ.10వేలు, జంతువదశాలకు రూ.6వేలు అదనపు ఆదాయం వచ్చినట్లు కమిషనర్ తెలిపారు. ఈవేలం పాటలో ఆర్వో లక్ష్మీబాయి, ఆర్ఐ శివ, సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం చోరీ

ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని జర్నలిస్టుల కాలనీలో నివాసముంటున్న రవికుమార్ కు చెందిన ద్విచక్రవాహనాన్ని గుర్తుతెలియని దొంగలు అపహరించుకుని వెళ్లినట్టు టూ టౌన్ పోలీసులు తెలిపారు. వివరాల మేరకు రవికుమార్ ప్రతిరోజులాగే సోమవారం రాత్రి ఇంటి ముందు తనవాహనాన్ని పార్కింగ్ చేసి ఇంటిలోకి వెళ్లాను. తిరిగి మంగళవారం ఉదయం లేచి బయటకు వచ్చి చూడగా తన వాహనంకనిపించలేదు. వెంటనే చుట్టు పక్కల ప్రాంతాలు. స్నేహితుల వద్ద ఆరాతీశాను. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుని ఉంటారని గమనించి టూటౌన్ పోలీస్ స్టేషన్లో పిర్యాదుచేశారు. ఆయన పిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఉగాది పురస్కారాలకు ఏఎస్ఐ బాలాజీ ఎంపిక



రొళ్ల మేజర్ న్యూస్ : జిల్లాలో అత్యుత్తమ సేవలను అందించిన పలువురు పోలీసులను ప్రభుత్వం గుర్తించి ఉగాది పురస్కారాలకు ఎంపిక చేయడం లో భాగంగా రొళ్ల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న బాలాజీ సేవలను ప్రభుత్వం మెచ్చి ఉగాది పురస్కారాలకు ఎంపిక చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం ఉగాది పురస్కారాలకు ఎంపికైన ఏఎస్ఐ బాలాజీని ఈ సందర్భంగా స్థానిక పోలీసు అధికారులు ప్రశంసించారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం..

### – వ్యవసాయ శాఖ అధికారి రవి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ప్రభుత్వ అనుమతి తో విత్తన కాయల కోసం వేరుశనగ సాగు చేసిన రైతులు ఉత్పత్తి చేసి నాణ్యమైన పంటకు సరైన మార్కెట్ ధర కల్పిస్తామని మంగళవారం మండల పరిధిలోని సానివారిపల్లి, మంగళ మడక గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఏపీ ఎస్ ఓ పి సీఏ గుంటూరు ఎక్స్టర్నల్ ఇన్స్ట్రక్టర్ డాక్టర్ రవి తెలిపారు. మండలం లో ఎఫ్పిఓ లో సభ్యత్వం కలిగిన 11 మంది రైతులు సాగు చేసిన వేరుసెనగ విత్తన పంట ఆయన పరిశీలించారు. పంట సాగులో వచ్చే పట్టాల్సిన మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులను వివరించారు. సిఫారసులకు మించి రసాయన ఎరువులు వాడరాదని, విత్తన ధ్రువీకరణ ప్రాముఖ్యతను వివరించారు. విత్తన నమూనాలను సేకరించి వాటిలో పురుగు మందుల అవశేషాలు గుర్తించడానికి బెంగళూరు లేపకు పంపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనరసింహ, ఏఈఓ షరీఫ్, ఎఫ్పి ఓ లక్ష్మీదేవి, ఏ పి ఎం హేమలత, నాగరాజు సంబంధిత రైతులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్టర్ చేసుకోండి

గార్లదిన్నె మేజర్ న్యూస్ ' మండలం లో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మరియు మండల వ్యవసాయ అధికారి పి.సోమశేఖర్ యర్రగుంట్ల, మార్తాడు, గార్లదిన్నె రైతు సేవా కేంద్రాలాలో ఏపీఫర ( ఆంధ్రా ప్రదేశ్ ఫార్మర్స్ రిజిస్టర్)నమోదు ని తనిఖీ చేసారు .రైతు విశిష్ట సంఖ్య నమోదు ఆఖరి తేదీ 29-03-2025 కావున రైతులు అందరూ గమనించాలి నమోదు చేస్కోవాలి అని కోరడం జరిగినది.కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలు , పిఎం కిసాన్ , అన్నదాత సుఖీభవ, పంటల భీమా,పంట కనీస మదత ధర పంట ఋణాలు పైన తెలిపిన పథకాలు అర్హులు అవలంటే ,సొంత భూమి ఉన్న ప్రతి రైతు విశిష్ట సంఖ్య కచ్చితంగా చేస్కుకోవాలని తెలియజేయడం జరిగింది . మంగళవారం వరకు గార్లదిన్నె మండలం 11,000 వేల రైతులు కి గను 4500 మాత్రమే నమోదు చేసుకున్నారు. కావున రైతులందరు ఆర్ఎస్కే కి వచ్చి ఆధార్ కార్డ్, పాస్ బుక్, వన్ బి , ఆధార్ లింక్డ్ మొబైల్ నమోదు చేసుకోవాలని తెలిపారు.



# స్టాక్ పాయింట్ వద్ద డీలర్ల ఆందోళన



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండలంలో ఉన్న పలువురు రేషన్ షాప్ డీలర్లకు తమ చౌక దుకాణాలకు నెల నెలా సరఫరా చేసే బియ్యం ఇతర నిత్యావసర సరుకుల బఫర్ ఎక్కువ ఉందంటూ స్థానిక స్టాక్ పాయింట్ అధికారి డీలర్లుకు బియ్యం సరఫరాలో కోత విధిస్తూ బియ్యం కార్డుల కంటే బఫర్ తక్కువ చేసి ఇస్తున్నారని తాము రేషన్ కార్డుల లబ్ధిదారులకు తక్కువ బియ్యం ఇస్తే తాము ఎలా ప్రజలకు పంపిణీ చేయాలని డీలర్లు ప్రశ్నించారు. గడచిన నెలల్లో ఇచ్చిన స్టాక్ కూడా ఈనెలల్లో ఇవ్వకుండా తక్కువ చేసి బఫర్ బియ్యం సరఫరా చేస్తుంటే తాము సగం మంది కార్డులకు కూడా బియ్యం పంపిణీ చేయలేని పరిస్థితిలో ఉన్నామని దీంతో గ్రామంల్లో ప్రజలు డీలర్లు స్టోర్ వద్ద నిలదీస్తున్నారని తాము వారికి ఎలా సమాధానం చెప్పాలని స్టాక్ పాయింట్ సిబ్బందిని నిలదీశారు. పలువురు డీలర్లు తమ తమ రేషన్ షాప్ పరిధిలో ఎన్ని రేషన్ కార్డులు ఉంటే వాటికి సరిపడా బియ్యం సరఫరా చేయాలని పలువురు డీలర్లు డిమెండ్ చేశారు. ఈ సారి కోట మొత్తం ప్రతి డీలర్లకు బఫర్ తక్కువ కాకుండా బియ్యం సరఫరా చేయాలని లేనియెడల తాము స్టాక్ పాయింట్ నుండి బియ్యం రవాణా చేయనియమని మందలపల్లి గ్రామానికి చెందిన డీలర్ కు బఫర్ పేరుతో బియ్యం సరఫరాలో పూర్తిగా కోత విధించినట్లు డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఈ నెల కోట బఫర్ తక్కువ లేకుండా ఎంతమంది రేషన్ కార్డుల లబ్ధిదారులు ఉన్నారో వారందరికీ సంపూర్ణ బియ్యం సరఫరా చేయాలనీ పలువురు డీలర్లు డిమెండ్ చేశారు ఒకవేళ ఎక్కడైనా ఎవరికైనా డీలర్లు పాత బఫర్ ఎక్కువ ఉంటే అలాంటి డీలర్ నుండి నెలకు కొంతమేరకు స్టాక్ తక్కువ ఇచ్చి బఫర్ తగ్గించుకోవాలని, ఒకేసారి బఫర్ తగ్గిస్తే తాము గ్రామాల్లో రేషన్ కార్డుల లబ్ధిదారులకు ఏ విధంగా బియ్యం పంపిణీ చేయాలని పలువురు డీలర్లు నిలదీశారు. ఇదిలా ఉండగా మండల వ్యాప్తంగా రేషన్ షాప్ డీలర్లు నెల నెలా తరలిస్తున్న బియ్యంలో స్టాక్ పాయింట్ నందు. 5 నుంచి 10 కేజీలు వరకు తక్కువ తూకాలు ఇస్తున్నట్లు పలువురు డీలర్లు ఆరోపించారు రేషన్ షాప్ డీలర్లు ఆందోళన చేస్తున్న సమయంలో స్టాక్ పాయింట్ అధికారి అందుబాటులో లేకపోవడంతో తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని డీలర్లు డిమెండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు, ఉద్యోగులకు అన్నదానం

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకుని ఎన్నో సేవా కార్యక్రమాలు, ఎన్నో దాన ధర్మాలు చేస్తుంటారు ముస్లీంలు. అందులో భాగంగా సమాజం కోసం అహర్నిసలు కష్టపడి పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు, పంచాయితి సిబ్బందికి, పోలీసులకి భోజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . స్థానిక పంచాయితి కార్యాలయంలో కార్యదర్శి రామాంజినేయులు సమక్షంలో, జామీయ మసీదు కార్యదర్శి అక్రమ్ బాషా ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. జామీయ మసీదు ముతువల్లి మహమ్మద్, టీడి బాబా, తేదేపా నాయకులు అన్సర్ బాషా, బంగారు షాపు షాషా, నూరు, వెల్డింగ్ షాపు షెక్షా, పపుల్లా, త్యాగి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. నిత్యం సమాజం కోసం పాటు పడుతున్న వీరికి ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ఓ పూట భోజనం పెట్టే అవకాశం రావడం నా అదృష్టమన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్, అక్రమ్ బాషాలు, ఈ భోజన కార్యక్రమంలో టిడి బాబా, ఏయస్ ఐ మురళి, పిసి జగన్ నాయక్, బ్రహ్మనందరెడ్డి, పంచాయితి సర్పంచ్ గంగాదేవి కుమారూడు వృధ్వీ, గుమాస్తా జయరాం, బాబాఫక్రోద్దిన్, పంచాయితి సిబ్బంది పాల్గోన్నారు.



## హాస్టల్ విద్యార్థిని పట్ల నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ అసభ్య ప్రవర్తన

### – బాలికను చూడటానికి వచ్చిన తల్లితో మోరపెట్టుకొని ఏడ్చిన విద్యార్థి – పోలీసులకు తల్లిదండ్రుల ఫిర్యాదు
### – ప్రిన్సిపాల్ లక్ష్మీపతి పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు అరెస్టు
### – ఇద్దరు డిఎస్పీలు, సిఐలు ఆధ్వర్యంలో విచారణ వేగవంతం





గోరంట్ల, మేజర్ న్యూస్ : విద్యా బుద్దులు నేర్పి కన్నబిడ్డలా చూడవలసిన మైనర్ విద్యార్థిని ప్రిన్సిపాల్ కన్నేసీ విద్యార్థిని పై చేతులు వేస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తుండడంతో విద్యార్థిని భరించలేక తల్లి కి మోరపెట్టుకోవడం తో ప్రిన్సిపాల్ వెకిలి చేష్టలు వెలుగు చుసాయి. హాస్టల్లో ఉన్న కుమార్తెను తల్లి చూడటానికి రావడంతో ప్రిన్సిపాల్ చేసిన వెకిలి చేష్టలు నిర్వాకంపై తల్లి ఎదుట మొర పెట్టుకుంది. దీంతో తల్లి మనసు బాధించి కుమార్తెను ఇంటికి పిలుచుకొని వెళ్లి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ ఆదేశాల మేరకు పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. దీంతో గోరంట్ల పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు మడకశిర ట్రైన్ డిఎస్పి ఉదయపావనీ, గోరంట్ల సీఐ బోయ శేఖర్ లు సిబ్బందితో అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు,. కుమార్తె ను బాగా చదివించి ఉన్నత స్థాయి చూడాలన్నా ఎంతో ఆశలతో తన కుమార్తెను హాస్టల్లో గత మూడు సంవత్సరాలుగా చదివిస్తుండగా ఇలాంటి పాడు పనులు చేయడానికి ప్రిన్సిపాల్ కు ఎలా మనసు వచ్చింది అంటూ ఆ తల్లిదండ్రులు డిఎస్పి ఎదుట కన్నీళ్ల పర్యంతమయ్యారు. విద్యార్థిని తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేపట్టామని డిఎస్పి వెంకటేశ్వర్ల తెలిపారు.

### నారాయణ ప్రిన్సిపాల్ లక్ష్మీపతిపై కఠిన చర్యలు తీసుకోని పాఠశాలను సీజ్ చేయాలి

#### – ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం డిఎస్పికు వినతి

గిరిజన మైనర్ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించి ఇబ్బందులకు గురిచేసిన గోరంట్ల నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీపతి పై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని ఆలిండియా బంజారా సేవా సంఘం నాయకులు మంగళవారం పోలీస్ స్టేషన్ చేరుకొని డిఎస్పి వెంకటేశ్వర్లు కు డిమాండ్ చేశారు. వెంటనే మరో విద్యార్థినికి ఇలాంటి సంఘటన జరగకుండా నారాయణ పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు మాజీ సర్పంచ్ రవి నాయక్, రంగానాయక్, పతినాయక్, బాలూ నాయక్, జగదీష్ నాయక్ పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వేళ ఇంట్లో దొంగతనం



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర నగర పంచాయతీలో గల ఎనిమిదవ వార్డు శివాపురంలో నివాసముంటున్న మహేష్ ఇంట్లో అర్ధరాత్రి సమయం దొంగలు చోరీకి పాల్పడ్డారు అనంతరం బాధితుడు మహేష్ మాట్లాడుతూ..రాత్రి సమయంలో నా భార్యను ఆసుపత్రికి తీసుకుని వెళ్లడం పసిగట్టిన దొంగలు అర్ధరాత్రి సమయంలో ఇంటి తలుపులు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి డబ్బు వెండి,బంగారం, పట్టుకెల్లారని బాధితుడు మహేష్ ఆవేదన వ్యక్తం చేస్తూ జరిగిన విషయాన్ని పోలీసులకు వివరించాడు.

## నేడు గుడిబండలో సర్వసభ్య సమావేశం



గుడిబండ మేజర్ న్యూస్:గుడిబండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు ఉదయం 10:30 కు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో గంగాధర్ తెలియజేశారు ఈ సర్వసభ్య సమావేశానికి సంబంధిత అధికారులు వారి పరిధిలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనుల నివేదికతో హాజరు కావాలని గుడిబండ మండల అధికారులను ఆయన కోరారు అనంతరం మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు కో ఆప్షన్ మెంబర్ సభ్యులు ఈ సర్వసభ్య సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని ఎంపీడీవో గంగాధర్ తెలియపరచారు.

## నేడు ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో ఇఫ్తార్ వేడుకలు

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో నేడు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో ఇఫ్తార్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. బుధవారం సాయంత్రం 6 గంటలకు పుట్టపర్తి పట్టణంలోని గణేష్ సర్కిల్ సమీపంలో కల మైనారిటీ షాదీ మహల్ నందు ఇఫ్తార్ వేడుకలు జరుగుతాయని, ఈ వేడుకలకు జిల్లా ఉన్నతాధికారులతో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, పార్లమెంట్ సభ్యుడితోపాటు ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసూతి సేవలు నిర్లక్ష్యం చేయరాదు

**- చిన్నపిల్లల కు, గర్భవతులకు వ్యాధినిరోధక టీకాలు వేయాలి**

**- టీబీ రహిత గ్రామాలను చేయాలని సూచన**




కదిరి, మేజర్ న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసూతి సేవలు నిర్లక్ష్యం లేకుండా కాన్పుల సంఖ్య పెంచాలని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌వో నాగేంద్ర నాయక్ అన్నారు. మంగళవారం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నందు కదిరి డివిజన్ మెడికల్ ఆఫీసర్ లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నాగేంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో ప్రసూతి సేవలను నిర్లక్ష్యం చేయకుండా, కాన్పుల సంఖ్య ను పెంచాలని సూచిం చారు. హై రిస్క్ గర్భవతులు కాన్పు అయ్యే వరకు సూపర్వైజర్లు బాధ్యత తీసుకొని, సురక్షిత కాన్పుల అయ్యేటట్లు చూడాలని తెలియచేశారు. చిన్న పిల్లలకు, గర్భవతు లకు వేయు వ్యాధినిరోధక టీకాలు, సరైన సమయానికి ఇవ్వాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వ్యాప్తంగా ఉన్న వైద్యాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాగేష్ బాబు



మడకశిర,మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం అర్బన్ సిఐగా నాగేష్ బాబు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అర్బన్ సిఐ నాగేష్ బాబు మాట్లాడుతూ, ప్రజల శాంతి భద్రతలకు ఎవరైనా భంగం కలిగిస్తే వారిని ఉపేక్షించబోమని ఆయన తెలిపారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లయితే తమకు సమాచారాన్ని అందించాలని ఆయన ప్రజలను కోరారు.

## పన్ను బకాయిలను ఒకేసారి చెల్లించి రాయితీని పొందండి..

**-మున్సిపల్ కమిషనర్ రంగస్వామి**



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర నగర పంచాయతీలో గల యావన్మంది ప్రజలకు తెలియ జేయడమేమనగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి,పన్ను,ఇంటి,పన్నులు ఖాళీ స్థలాల పన్నుల బకాయిల ను 31-3-2025.తేదీ లోపు ఒకేసారి ఏక మొత్తంలో చెల్లించి మిగతా 50 శాతం వడ్డీ రాయితీని పొందవచ్చు ఈ సదుపాయం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే పన్ను బకాయిలు లేకుండా వడ్డీ కట్టిన వారందరికీ వర్తించును సదరు వడ్డీతో 50 శాతం రాబోవు ఆర్థిక సంవత్సర పన్నుల కు జమ కాబడును ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పుర ప్రజలందరూ ఆస్తి పన్నులు ఇంటి పన్ను , ఖాళీ స్థలాల పన్నులు చెల్లించి మడకశిర పట్టణాభివృద్ధికి తోడ్పడవలెనని తెలియజేయడమైనది.

# బఫర్ పేరిట కోత

**- ప్రభుత్వానికి డీలర్లకు చెడ్డ పేరు - డీలర్ల ఆవేదన**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : తక్కువ తూకాలకు తోడు స్టాక్ బఫర్ పేరిట చౌక దుకాణాలకు తక్కువ పరిణామంలో బియ్యం సరఫరా చేస్తున్నారని, కార్డుదారులందరికీ సక్రమంగా బియ్యం పంపిణీ చేయలేని పరిస్థితి నెలకొందని, తద్వారా కూటమి ప్రభుత్వానికి, డీలర్లకు చెడ్డ పేరు వస్తోందని, బఫర్‌తో సంబంధం లేకుండా కార్డుదారుల సంఖ్యకు అనుగుణంగా పూర్తిస్థాయిలో బియ్యం కోట ఇవ్వాలని, లేనిచో పంపిణీ చేపట్టబోమని మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డీలర్ల సమావేశంలో సిఎస్డిటి మునిస్వామి ఎదుట డీలర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గత వైకాపా పాలనలో అధికారుల నిర్లక్ష్యం, అప్ప టి డీలర్ల చేతివాటం, అవినీతి కారణంగా కార్డుదారులకు సక్రమంగా సరఫరా చేయక పోవడం వాటికి సంబంధించిన బయో మెట్రిక్ నమోదు చేయకపోవడంతో ప్రభుత్వం సరఫరా చేసిన బియ్యం స్టాక్ బఫర్ గా నమోదు అయ్యింది అన్నారు. వాటిపై సరియైన తనిఖీలు చేయక పోవడం రికార్డుల ఆధారంగా బఫర్ పేరి ట బియ్యం కోటాలో కోత విధించడం వలన దుకాణాలకు 100 క్వింటాలు రావాల్సి ఉండగా 50 క్వింటాళ్లు మాత్రమే అందుతుందన్నారు. అలాగే స్టాక్ పాయింట్ నుండి బియ్యం బస్తాలను తరలించే సమయంలో ఒక్కో బస్తాలో మూడు కేజీల వరకు తక్కువ తూకాలు వస్తున్నాయని, వీటిని అధికారుల దృష్టికి తెచ్చిన పట్టించుకోలేదన్నారు. బఫర్ పేరిట కోత విధించడం, తక్కువ తూకాలతో బస్తాలు రావడం వలన కార్డుదారులందరికీ సక్రమంగా బియ్యం సరఫరా చేయలేని పరిస్థితి నెలకొంది అన్నారు. ఈ విషయాలు తెలియని లబ్ధిదారులు తమను దొంగల్లాగా చూస్తున్నారన్నారు. మండలంలో 54 ప్రభుత్వ చౌక దుకాణాలు ఉండగా 11మంది మాత్రమే ఎం డి ఆర్ ఎం ఆపరేటర్లు ఉన్నారని వారు సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో సకాలంలో బియ్యం సరఫరా చేయలేకపోతున్నామన్నారు. గత బఫర్ తో సంబంధం లేకుండా కార్డు సంఖ్యాక ఆధా రంగా పూర్తిస్థాయి బియ్యం కోట సఫరా చేయాలని, ఎండీఎం ఆపరేటర్ తో సంబంధం లేకుండా నేరుగా డీలర్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని వారి సందర్భంగా కోరారు. గత తొమ్మిది నెలలుగా ఇదే పరిస్థితి మండలంలో నెల కొని ఉందని అధికారులకు ఉన్నత అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేదన్నారు. తమకు గత బఫర్ తో సంబంధం లేకుండా పూర్తిస్థాయి కోట ఇవ్వాలని లేనిచో పంపిణీ నిలిపివేస్తామని వారు హెచ్చరించారు. డీలర్ల సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక అందజేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సిఎస్డిటి మునిస్వామి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, తుమ్మల సూరి, సిరిగారిపల్లి రవి, అశోక్, డీలర్లు పాల్గొన్నారు.

# సాగుదారులను గుర్తించి న్యాయం చేస్తాం : ఆర్డిఓ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : భూమి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అసలైన లబ్ధిదారులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని, సాగు దారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ మహేష్ తెలిపారు. మండల పరిధిలోని అడవి బ్రాహ్మణ పల్లి తండాకు చెందిన తిరుపాల్ నాయక్, శ్రీనివాసులునాయక్, నారాయణమ్మ, లక్ష్మీ రాం నాయక్, గాయత్రి తదితర రైతులు తాము సాగు చేసుకుంటున్న భూములను రి సర్వే సందర్భంగా ఆన్లైన్లో ఇతరుల పేర్లు నమోదు చేశారంటూ తమకు న్యాయం కల్పించాలంటూ ఆర్డిఓ మహేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా మంగళవారం ఆర్డిఓ మహేష్, తాసిల్దార్ నారాయణ స్వామి క్షేత్రస్థాయిలో సిబ్బందితో కలిసి పరిశీలించారు. రికార్డుల మేరకు ఎవరి పేరు ఆన్లైన్లో నమోదు చేశారు, ఎవరు సాగులో ఉన్నారు అన్న వాటిని పరిశీలిస్తామని, ఏదైనా పొరపాటు జరిగిన దానిని సరిదిద్దుతామని ఆర్డిఓ మహేష్ బాధితులకు తెలిపారు. కేవలం ఆన్లైన్లో ఉన్నంత మాత్రాన భూములకు యజమానులు కాలేరని, సాగు చేసుకున్న వారికి సంబంధిత భూమి



చెందుతుంది అన్నారు. అనంతరం సంబంధిత పొలాలను సాగు చేసుకున్న వారి నుంచి వివరాలు సేకరించారు. సర్వే నెంబర్లు ఉండాల్సిన వ్యక్తులు లేకుండా ఇతరులు సాగు చేయడానికి వీలు లేదన్నారు. ఈ ఫిర్యాదు పై సమగ్ర దర్యాప్తు నిర్వహించి నివేదిక అందించాలని తాసిల్దార్ నారాయణస్వామికి ఆదేశించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి బాధితులకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# భూ రీ సర్వేపై గ్రామసభ : తహసిల్దార్

అగళి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మధుడి గ్రామంలో మంగళవారం భూరీసర్వేపై తహసిల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో గ్రామసభ, నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు తమ భూమిని రీసర్వే చేసుకునేవారు ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా సర్వే, సబ్ డివిజన్ చేయించుకోవచ్చునన్నారు.. సర్వేలో భూములు ఎవరైతే సాగు చేస్తున్నారో వారికి పట్టాదార్ పాస్ పుస్తకం ఇవ్వడం జరుగుతుం దన్నారు. అదేవిధంగా పాసు పుస్తకాల్లో తప్పుఒప్పులున్నా రైతులు ఈ భూ రీ సర్వే ద్వారా ఎవరు హక్కుదారులో నిర్ణయించడం జరుగుతుం దన్నారు. దీంతో రైతులు భూములను సర్వే చేయించుకొని పక్కాగా హక్కులు పట్టాదార్ పాస్ పుస్తకాన్ని పొందవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ సుబ్బారావు,రెవిన్యూ ఇన్స్పెక్టర్



చంద్రశేఖర రావు, మండల సర్వేయర్ మారుతి, గ్రామ రెవెన్యూ అధికారి చంద్రమౌళి ,ఎంపిటిసి విమల సదానంద ఆరాధ్య, తాలూకా బీసీ సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి, చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

# 31లోపు పన్నులు చెల్లించండి..

కదిరి, మేజర్ న్యూస్: పట్టణ వాసులు ఆస్తి పన్నులు, ఖాళీ జాగా పన్నులు బకాయి ఉన్న మొత్తాలను ఈనెల 31 లోపు చెల్లించినట్లయితే 50% వడ్డీ మినహాయింపు వర్తిస్తుందని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. 2024 25 సంవత్సరానికి సంబంధించి నా పన్నులు ఇదివరకే చెల్లించిన వారికి రాబోవు సంవత్సరానికి 50 శాతం సర్దుబాటు రాయితీ చేయబడునని, ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 50 శాతం వడ్డీ మినహాయింపు లబ్ధి పొందాలని కోరారు.

పురపాలక సంఘం లోని ఆస్తి పన్ను, ఖాళీగా పనులు బకాయిపై 50 శాతం వడ్డీ మార్కెట్ చేయడం జరిగిందన్నారు. పట్టణ వాసులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈనెల 31 లోపు పన్నులు చెల్లించాలని కోరారు.

# గుట్టుచప్పుడు కాకుండా దిద్దుబాటు.!

## – సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కర్ర పెత్తనంపై సర్వత్రా విమర్శలు
## – దిద్దుబాటుతో తప్పించుకునే యత్నం – ఇతర ఉద్యోగులపై ఒత్తిడి
## – తామేమి చేసామంటూ తిరగబడిన వైనం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇటీవల నేటి దినపత్రిక సూర్య అసుపత్రిలో కర్ర పెత్తనం అనే కథనాన్ని ప్రచురించింది. దీంతో దిద్దుబాటు చర్యలలో భాగంగా ఆ ఉద్యోగిని తన చేసిన తప్పులను సరిదిద్దుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా గత కొన్నేళ్ల నుంచి తప్పుడు బిల్లులతో ఖజానాను ఖాళీ చేసిన వైనం ఎక్కడ బయట పడుతుందోనని భయపడుతూ ఏకంగా రికార్డులనే తారుమారు చేసిందంటూ తీవ్రమైన ఆరోపణలు వెళ్ళు వెతుతున్నాయి. ఇందులో భాగంగా ఇతర ఉద్యోగులపై కూడా ఒత్తిడి తెచ్చి వారితో ఎలాంటి తప్పిదాలు జరగలేదన్నట్లుగా తప్పుడు వ్యవహారాన్ని నడిపించేందుకు సర్వం సిద్ధం చేసి గుట్టు చప్పుడు కాకుండా వ్యవహారాన్ని నడిపించే క్రమంలో ఆ సదరు ఉద్యోగి ఉన్నట్లు తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల అండదండలు ఉండడంతో తిలా పాపం తల పిడికెడుగా వ్యవహరించడం తో ఇక అందరూ కలిసికట్టుగా వ్యవహరించి ఈ వ్యవహారాన్ని నడిపించాలని చర్యలు చేపట్టారు.



### తాను ఏమీ చేయలేదని ధృవీకరించాలి

ఇదేమీ విడ్డూరం...... ఇది అంతా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఇతర ఉద్యోగుల పట్ల తాను అనుసరించిన దౌర్భాగ్యమైన వ్యవహారానికి తానేమీ చేయలేదని మీరు ధృవీకరణ అందించాలంటూ వారిపై వత్తిడి చేస్తుంది. అసలు ఈ మొత్తం వ్యవహారానికి మాకు ఎలాంటి సంబంధం లేకుండా మేము ఎందుకు ఇందులో భాగస్వాములు అవుతామని వారు తేల్చి చెప్పారు. దీంతో డ్యామిట్ కథ అడ్డం తిరిగిందని భావించిన ఆమె ఏకంగా మొత్తం వ్యవహారాన్ని చక్కదిద్దే పనుల్లో బిజీబిజీగా మారింది. దీంతో


సూర్య
20 Mar 2025 - Page 1
సూపర్ స్పెషాలిటీలో
ఉద్యోగి కర్ర పెత్తనం?

ఏకంగా గత మూడేళ్ల కాలంలో పెట్టిన అన్ని బిల్లులను వాటికి సంబంధించిన రికార్డులను మార్చే పనిలో సదరు ఉద్యోగి ఉన్నట్లు సూపర్ స్పెషాలిటీకి చెందిన ఇతర సిబ్బంది తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు.

### విచారణ చేస్తున్నాం

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి జరిగిన వ్యవహారానికి సంబంధించిన గత మూడు రోజుల క్రితమే విచారణ కోసం వైద్యులను నియమించాం అని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. వారు అందించే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. దిద్దుబాటు చర్యలు చేస్తున్నట్లు సమాచారం అని అడిగితే తనకేమీ తెలియదని ఆయన సమాధానం ఇచ్చారు.

# భూసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి : ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో వందలాదిమంది రైతులు వారి భూములకు సంబంధించిన సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. అలాంటి రైతుల సమస్యల పరిష్కరించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రెవెన్యూ అధికారులను కోరారు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఐదు మండలాల రెవెన్యూ అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల్లో పాలనాఆ యంత్రాంగంపై నమ్మకం పెరిగిందని కాలవ పేర్కొన్నారు. అందువల్లనే ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూవివాదాలు ఇప్పుడు పరిష్కారం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పిర్యాదుల పరిష్కార



వేదికలో వచ్చిన ఆర్జీలపై సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాదర్బార్ పేరుతో తాను నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో అందిన పిర్యాదులపై చర్యల నివేదికలను ఎప్పటికప్పుడు నాకు తెలియజేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఇకపై ప్రతి బుధవారం వివిధ మండలాల్లో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి పార్టీ కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరిస్తామన్నారు. ఈ ఆర్జీల పరిష్కారానికి ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. పిర్యాదుల్లో 70 శాతం రెవెన్యూ సంబంధిత సమస్యలే ఉన్నాయని మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం అయ్యే వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే అర్హులైన వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని, గ్రామాల్లో ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాల కెటాయింపుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ భూములను సాగుచేసుకుంటున్న వారిలో అర్హులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, రాయదుర్గం, బొమ్మనహాళ్ , గుమ్మగట్ట తహసీల్దార్లు నాగరాజు, మునివేలు, శ్రీనివాసులు తో పాటు మున్సిపల్ కమీషన్ దివాకర్ రెడ్డి, డీఈ రవిప్రకాష్, డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

### అకాల వర్షాలతో దెబ్బతిన్న తోటలను పరిశీలించిన
## కేతిరెడ్డి పెద్దారెడ్డి, సాకే శైలజానాథ్

యల్లనూరు,మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు ,పుట్లూరు మండలంలో భారీ ఈదురు గాలులు, అకాల వర్షాలతో రైతులు నష్టపోయన పంట పొలాలను తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, శింగనమల మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ పరిశీలించారు.మడ్డిపల్లి, జంగంరెడ్డిపేట, ఎలుట్ల, నీర్జాంపల్లి, దంతలపల్లి గ్రామాలలో అరటి, మొక్కజొన్న ,బొప్పాయి తోటలను పరిశీలించారు.పంటలు నష్టపోయిన రైతులతో మాట్లాడి, వారికి జరిగిన నష్టాన్ని ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షులు నారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం జనరల్ సెక్రెటరీ వంశీ గోకుల్ రెడ్డి, వైసీపీ నాయకులు పూల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులు కార్డెన్ సెర్చ్



కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ పరిధిలోని పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న టి ఎన్ పాలెం లో మంగళవారం ఉదయం ముదిగుబ్బ రూరల్ సీఐ శ్యామా రావు పట్నం,తాడిమర్రి ఎస్ఐలు, పోలీసులతో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు ఫ్యాక్షన్ కు దూరంగా ఉండాలని, ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని, అలాగే వాహనాలపై వెళ్ళేటప్పుడు హెల్మెట్ పెట్టుకుని తగు జాగ్రత్తలు పాటించాలని, వయసు పైబడిన వారు అవసరమైతే తప్ప బయటకు వెళ్ళరాదని ప్రస్తుతం వేసవి ఎండలు విపరీతంగా ఉన్నాయి. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి


## కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యం
### – జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్




పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అను నిత్యం ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే సేవలలో నిమగ్నమైన పారిశుద్ధ్య కార్మికుల భద్రత సంక్షేమానికి అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో త్రైమాసిక జిల్లా స్థాయి స్కావెంజర్ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివవరంగ ప్రసాద్, కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, గంగులప్ప, వెంకటలక్ష్మి నాగలక్ష్మి, ఎల్డిఎం రమణ కుమార్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాధిక, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అపరిశుభ్ర వృత్తులు నిర్వహించే వారికి అవసరమైన మేరకు గ్లౌజులు, మాస్కులు అందించాలని సంబంధిత శాఖ అధికారు లను ఆదేశించారు. ముఖ్యంగా జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదివరకే గుర్తించిన పారిశుద్ధ్య కార్మికుల జాబితాను ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి తెప్పించుకొని రీ –.సర్వే చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి కమిషనర్ ప్రహల్లాద, పెనుగొండ శ్రీనివాసులు ,మడకశిర రంగస్వామి, కదిరి కిరణ్ కుమార్, ధర్మవరం కమిషనర్లు ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.





# ఎస్సీ వర్గీకరణ కూటమి ప్రభుత్వంతోనే సఫలీకృతం

### థాంక్యూ సీఎం సార్ అంటూ పాలాభిషేకం

### కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న దళిత నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప ఎన్టీఆర్ సర్కిల్ వద్ద దళిత సంఘాల నాయకులు, టిడిపి నాయకులు మంగళవారం డాక్టర్ అంబేద్కర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారం జరిగినందుకు థాంక్యూ సీఎం అంటూ పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. అనంతరం దళిత నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ పై పోరాటం చేశామని, సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే సంవత్సరంలోపు ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కరించారని, అందుకు గాను సీఎం సార్ థాంక్యూ అంటూ కృతజ్ఞతలు తెలిపామన్నారు. సామాజికపరంగా, ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీలకు వర్గీకరణతో న్యాయం జరిగిందని ఇందుకు కృషిచేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ఋణపడి ఉంటామన్నారు కూటమి ప్రభుత్వం తోనే ఇది సాధ్యమైందన్నారు. టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఈ కార్యక్రమంలో పాల్గొని దళిత సోదరులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంచి రాముడు, శ్రీరంగాపురం తిప్పేస్వామి, గంగవరం రామాంజనేయులు, నారాయణ, గోవిందరాజులు, పర్వతప్ప ,తిప్పేస్వామి, నూరి అంగడి శ్రీరాములు, బి నారాయణస్వామి, వన్నూరు స్వామి, లాలు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలకు అడ్డుకట్టు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

### వైద్యాధికారి డాక్టర్ పావని



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకట్టు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,18 ఏళ్ల వయస్సు నిండని అమ్మాయిలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్న ముష్టూర్ ఉప కేంద్రంలో మంగళవారం డాక్టర్ పావని ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణ నివారణ, వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యం పై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయని గుర్తు చేశారు. బాల్య వివాహాలతో టీనేజీ గర్భధారణ, పుట్టబోయే పిల్లలపై కూడా అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని సూచించారు. శిశువు బలహీనంగా జన్మించడం, బరువు తక్కువగా పిల్లలు పుట్టడం, మృత శిశువులు జన్మించడం లాంటివి జరుగుతాయన్నారు. బాల్య వివాహాల నివారణకు చదువు ఒక్కటే పరిష్కార మార్గమని, ఆడపిల్లలు ప్రతి ఒక్కరు చదువు పైన తమ దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయట ఎండలో తిరగరాదని, నీడ పాటున ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, సిహెచ్ఓ హిమబిందు, హేమలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**గార్లదిన్నె మజర్ న్యూస్ :** కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఇల వేల్పుగా విరాజిల్లు తున్న ముత్యాలమ్మ తల్లికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగా రాజు వేకువ జామున స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేశారు. పలు గ్రామాల నుంచి భక్తు లు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు స్వామివారికి మొక్కులు నెరవేర్చారు.

# సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణము కోసం 25,116 రూపాయలు విరాళం అందుచేత...

### అంగన్వాడి టీచర్ ఏమినేని శ్యామల



**కూడేరు మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రంలోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం నూతన రథం నిర్మాణం కొరకు శివరంపేట అంగన్వాడి టీచర్ శ్యామల 25,116 /– నగదు ను ఆలయ అభివృద్ధి నిర్వాహకులకు అందజేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మా తండ్రి అయిన ఏమినేని పుల్లయ్య నాయుడు జ్ఞాపకార్థం నూతన రథం నిర్మాణమునకు ఆలయ అభివృద్ధికి 25,116 రూపాయలు విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతలను రథం నిర్వాహకులైన పెద్దలు ఆలయ అర్చకుడు మహేష్ స్వామి వారిని శాలువాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నూతన రథం కార్యనిర్వాహకులు అంకెసంగప్ప, తోపుదుర్తి రామచంద్రప్ప, మల్లికార్జున నాయుడు, చిన్న వీరప్ప, కుమార్ గౌడ్, చింతల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నేటి సమాజంలో బాల, బాలికలపై లైంగిక వేధింపులు, ఘటనలు పెరిగిపోతున్నాయని, వీటిపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ సూచించారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం ఇటుకులపల్లి పంచాయతీ చిన్న కుంట తాండ ( ఎస్టి కాలనీలో) పోక్సో చట్టంపై ఎంపీడీవో దివాకర్ అధ్యక్షతన ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శివ ప్రసాద్ యాదవ్ తో పాటు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బి. రామాంజనేయులు, తహశీల్దార్ మోహన్ కుమార్, ఇటుకులపల్లి సిఐ హేమంత్ కుమార్, ప్రజా ప్రతినిధులు, మండల వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ చిన్నారులపై రోజురోజుకు లైంగిక వేధింపులు పెరిగిపోవడం బాధాకరమని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. లైంగిక వేధింపుల నుండి రక్షణ కోసం ప్రభుత్వాలు పోక్సో చట్టాన్ని తీసుకొచ్చాయని, దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు తెలియజేశారు.

# ఏప్రిల్ 1వ తేదీ నుంచి పాలీసెట్ ఉచిత శిక్షణ

### పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె అస్రాఫ్ అలీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు 2025 ఏప్రిల్1వ తేదీ నుంచి ఏప్రిల్ 28వ తేదీ వరకు పాలీసెట్ –2025 పట్టణంలోని ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంగా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చిన్న ముష్టూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె. అశ్రాఫ్ అలీ మంగళవారం తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శిక్షణకు హాజరయ్యే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పాలీసెట్ లో అధిక మార్కులు సాధించడానికి అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం చే శిక్షణ కొనసాగుతుందన్నారు. అదేవిధంగా పాలిసెట్ పరీక్ష దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు, సెంటర్ లో పాలిటెక్నిక్ సిబ్బంది అందుబాటులో ఉంటారని గుర్తు చేశారు. ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకునేందుకు 2025 ఏప్రిల్ 15వ తేదీ ఆఖరి అవకాశంగా , ఏప్రిల్ 30 వ ఇది ప్రవేశ పాలిసెట్ పరీక్ష ఉంటుందని చెప్పారు. ఉరవకొండ పాలిటెక్నిక్ కళాశాలలో గత రెండేళ్ల కాలంలో ఎన్నో కార్పొరేట్ సంస్థలు హుందాయి స్టీల్, సుజలాన్, కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రయోగశాలను విద్యార్థుల కోసం అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పాలిటెక్నిక్ లో చేరే విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్షిప్ సౌకర్యం ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల జనరల్ సెక్షన్ శాఖ అధిపతి వి నరసింహారెడ్డి, ఎస్. అలీ ఆఫ్ హుస్సేన్, ఈ ఈ ఈ శాఖ అధిపతి సురేష్ బాబు, సివిల్ ఇంజనీరింగ్ శాఖ అధిపతి డాక్టర్ సులోచన సూచించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు 9177942568 నెంబర్ కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

# మెకానికల్ విభాగంలో అవగాహన సదస్సు...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు ఆదేశాలతో మెకానికల్ విభాగం సెమినార్ లో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, ఆచార్య ఎస్. చంద్ర మోహన్ రెడ్డి సంధాన కర్తలుగా మంగళవారం ఔట్కమ్ బేస్ట్ ఎడ్యుకేషన్ ఫిలసఫీ బ్లూమ్స్ టాక్సనమీ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి నోట్ స్పీకర్ గా విచ్చేసిన ఇంటర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్వాలిటీ అక్రిడేషన్ హైదరాబాద్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ టి. రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ.. తన విలువైన సూచనలను సలహాలను అందరి అధ్యాపకులకు ఇచ్చారు. ఔట్కమ్ బేస్ట్ ఎడ్యుకేషన్ ఫిలసఫీ బ్లూమ్స్ టాక్సనమీ గురించి విపులంగా చర్చించి కళాశాల యొక్క ఔన్నత్యాన్ని మరింత మెరుగు పరుచుకోవడానికి తగు సూచనలు సలహాలు ఇచ్చి, టీచింగ్ యొక్క నాణ్యత ప్రమాణాలు రూపొందించుకోవడానికి కావలసిన అన్ని విషయాలను చర్చించారు. ముఖ్యంగా టీచింగ్ –లెర్నింగ్, రీసెర్చ్, మౌలిక సదుపాయాలు, పూర్వ విద్యార్థుల కాంట్రిబ్యూషన్ అంశాల పై దృష్టి సారించాలని తెలిపారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈ సదస్సు కు అనుమతి ఇచ్చిన ఉపకులపతి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ... అధ్యాపకులు అందరు ఈ సదస్సు ను సద్వియోగం చేసుకుంటారని మన కలశాలను మరింత ముందుకు తీసుకరావాలని, ర్యాకింగ్ ప్రమాణాలలో ముందు ఉంచాలని ఆకాక్షించారు. ఈ సదస్సు కార్యాచరణ ప్రణాళిక ను వివరించారు. అలాగే అందరి కృషి తోనే కళాశాల నాణ్యత ప్రమాణాల ను పెంపొందించు కోవచ్చునని తెలిపారు. కళాశాలకు మంచి ర్యాకింగ్ రావాలంటే ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని తెలిపారు. కార్యక్రమానికి యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ , కళాశాల సీనియర్ ఆచార్యులు, వివిధ విభాగాధిపతులు, కళాశాలల అధ్యాపకులు, బోధన భోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన రథం నిర్మాణం కొరకు 70,120 రూపాయలు విరాళం....

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణం కొరకు స్వర్గీయ బోయ దాసరి లక్ష్మీదేవి, భర్త దాసరి దాసన్న, వీరి కుమారులు అయిన దాసరి ఓబయ్య (లేట్), దాసరి నరసింహులు, దాసరి నారాయణ, దాసరి రామంజి, దాసరి శ్రీరాములు, దాసరి వెంకటేశులు వీరు తల్లిదండ్రులు జ్ఞాపకార్థం శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథమునకు విరాళాలు అందజేశారు,ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతులను ఆలయ అర్చకుడు మహేష్ స్వామి కార్యనిర్వాహకులు విరాళాలు అందజేసిన దాతలనుఘనంగాసన్మానించారు, ఈకార్యక్రమంలో నూతన రథం కార్యనిర్వాహకులు కుమ్మర ఓబలప్ప, తోపుదుర్తి రామాంజనేయులు,అంకె సంగప్ప, ఎడమల ఈశ్వరయ్య, కుమ్మర వెంకట రాముడు, మల్లికార్జున, చిన్న వీరప్ప, దాసరి శ్రీరాములు, అంకె రమేష్, హెూటల్ రాము తదితరులు పాల్గొనగా భక్తాదులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు.

# కన్నతండ్రిని చంపిన కసాయి తనయుడు.

### రెండెకరాల ఆస్తి తగాదే కారణమంటున్న కుటుంబసభ్యులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఆస్తి కోసం కసాయిగా మారి కన్నతండ్రినే హతమార్చిన దారుణమైన ఘటన మండలంలోని టి.వీరాపురం గ్రామంలో చోటు చేసుకుంది. రెండెకరాల భూమి తనపేరిట రాసి ఇవ్వాలంటూ వాగ్వివాదానికి దిగి, ఆవేశంలో విచక్షణ కోల్పోయి తండ్రి మోదూరి సుంకప్ప ఆలియాస్ స్వాగయ్య (65) ను ఏకైక కుమారుడైన మోదూరి వన్నూరుస్వామి మంగళవారం మధ్యాహ్నం ఇంట్లోనే గొడ్డలితో నరికి చంపిన ఘటన సంచలనం రేపింది. హత్యా ఉదంతంపై బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు హత్య గావింపబడిన సుంకన్నకు ఐదు మంది ఆడపిల్లలు, ఏకైక కుమారుడు సంతానం. ఒకేఒక కుమారుడైన వన్నూరుస్వామి గొర్రెల వ్యాపారం చేస్తూ జీవనం చేస్తున్నాడు. తల్లి, దండ్రి ఒక ఇంట్లో జీవనం సాగిస్తుండగా , వన్నూస్వామి కుటుంబం మరో ఇంట్లో పక్కపక్కనే నివాసం ఉంటున్నారు. ఆస్తి విషయమై సోమవారం నుండి తండ్రీ కొడుకుల మధ్య వాగ్వాదం జరుగుతోంది. తండ్రి తనకు భూమి ఇవ్వడం లేదని కోపోద్రేకుడైన వన్నూరుస్వామి తండ్రి ఉన్న ఇంట్లోకి మంగళవారం మధ్యాహ్నం చొరబడి మంచంపై పడుకున్న తండ్రిని గొడ్డలితో మెడపైన, కాళ్లపైన విచక్షణారహితంగా నరికారు. గమనించిన వన్నూరు స్వామి తల్లి కేకలు వేస్తూ రోదించింది. తల్లి రోదనలు విన్న స్థానికులు చుట్టుముట్టారు. అప్పటికే కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న సుంకన్న తుది శ్వాస విడిచాడు . ఈ సంఘటనపై గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన ను తెలుసుకున్న అర్బన్ సీఐ జయానాయక్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. నిందితుడు వన్నూరుస్వామిని అదుపులోకి తీసుకుకుని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

### ఇది కూటమి ప్రభుత్వం కాదు

# కుతంత్రాల ప్రభుత్వం

- జడ్పిటిసి నీలం భాస్కర్

-విద్యా వ్యవస్థను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

-మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదు.

-ఒక సంవత్సరం తల్లికి వందనం గోవిందా.

-ఫీజులు అరకొరగా మంజూరు.

-ఎస్సీ హాస్టల్ పర్యవేక్షణ గాలిలో దీపం లాంటిది.



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఈ ఆంధ్ర రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తూ పాలన సాగిస్తూ ఉందని బుక్కరాయసముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ స్కూళ్లలో చేరిన విద్యార్థుల సంఖ్య గతంలో కంటే కూడా చాలా తక్కువగా నమోదయింది అంటే ప్రైవేట్ స్కూళ్లలో చేరుతున్న వారి సంఖ్య గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువగా ఉందని జెడ్పిటిసి నీలం భాస్కర్ అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ స్కూళ్లలో చేరిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ ఉండేది కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ బడులలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గింది.ఇక మధ్యాహ్న భోజనం గురించి అయితే సరే సరి. పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత లేక చాలావరకు తమ ఇళ్ల నుంచి క్యారియర్లు తెచ్చుకునే పరిస్థితి ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నది. ఈ సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లిన వారు పిల్లలను భయపెట్టి క్యారియర్లు తీసుకురాకుండా చేయగలుగుతున్నారే తప్ప విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి అన్న కనీస ధ్యాస కూడా లేకుండా పోయింది. గతంలో 15 రకాల ఆహార పదార్థాలతో తయారుచేసిన భోజనం అందించేవారు. ఏనాడు కూడా విద్యార్థులు ఇళ్ల నుంచి క్యారేళ్లు తెచ్చుకున్న సందర్భాలు లేవు. విద్యాశాఖ మంత్రి ఈ విషయం మీద దృష్టి సారించి విద్యార్థులకు నాణ్యమైన భోజన అందించాలని కోరుతున్నాము. ప్రతి పేద విద్యార్థి తన పేదరికం వల్ల విద్యకు దూరం కాకూడదని ఉద్దేశంతో ఆనాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కుతూ సకాలంలో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైయస్సార్సీపి పోరాటం వలన జనవరికి నెలలో రు. 785 కోట్లు మార్చి 21వ తారీకున రూ. 600 కోట్లు రాబోవు రోజుల్లో మరో రూ .400 కోట్లు రిలీజ్ చేస్తామని విద్యాశాఖ మంత్రి చెప్పారు. అంటే ఈ విద్యా సంవత్సరానికి గాను రూ. 2,800 కోట్లు అవసరమైన చోట కేవలం 1788 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు . ప్రతి విద్యా సంవత్సరానికి గాను ఫీజులు రూ .2800 కోట్లు విద్యార్థుల వసతులు కోసం మరో రూ.1100 కోట్లు అవసరం అవుతాయి కానీ బడ్జెట్లో కేవలం రూ. 2600 కోట్లు మాత్రమే కేటాయించారు. దీన్ని బట చూస్తేనే తెలుస్తుంది కూటమి ప్రభుత్వానికి పేద విద్యార్థుల పట్ల ఎంత ప్రేమ ఉన్నది అని. అయ్యా విద్యాశాఖ మంత్రి ప్రభుత్వ విద్య పట్ల నిర్లక్ష్య వైఖరిని వీడనాడి ప్రభుత్వ విద్యను బ్రతికించాలని జడ్పిటిసి నీలం భాస్కర్ విజ్ఞప్తి చేశారు. ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆశపడతారు కానీ కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధంగా పాలన సాగిస్తా ఉన్నారు. కోడుమూరులో ఎస్సీ హాస్టల్లో జరిగిన సంఘటన ఇందుకు నిదర్శనం. రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టల్ ల కూడా సరైన పర్యవేక్షణ లేక విద్యార్థులు భవిష్యత్తు అంధకారమవుతోంది. ప్రభుత్వ ఎస్సీ హాస్టల్లో తోటి విద్యార్థులు ఒకరికొకరు గొడవలు పడే స్థాయికి వచ్చారు అంటే ఆ హాస్టల్లో పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. విద్యశాఖ మంత్రి వీటికి బాధ్యత వహించి భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.





## సేవా కార్యక్రమాల మధ్య ఆలూరి నారాయణమ్మ వర్ధంతి

-అనంతపురంలో సేవా కార్యక్రమాలు

-మాతృమూర్తి ఆలూరు నారాయణమ్మ వర్ధంతిని పురస్కరించుకుని రక్తదానం, అన్నదానం,సేవా కార్యక్రమాలు నిర్వహించారు

-కళాశాల కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి స్వయంగా రక్తదానం చేయగా

- మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చీరలు పంపిణీ

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( ఎస్ ఆర్ ఐ ట), అనంతపురం వేదికగా ఈరోజు ఆలూరు నారాయణమ్మ 18వ వర్ధంతిని పురస్కరించుకుని, కళాశాల మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా, కాలేజీ క్యాంపస్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని మానవత్వాన్ని చాటారు. ప్రత్యేకంగా, కళాశాల కార్యదర్శి ఆలూరు సాంబశివ రెడ్డి స్వయంగా రక్తదానం చేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. అంతేకాక, కళాశాలలో పనిచేస్తున్న మహిళా నాన్-టీచింగ్ సిబ్బందికి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీని మాజీ శాసనసభ్యురాలు మరియు కళాశాల చైర్పర్సన్ అయిన జొన్నలడ్డ పద్మావతి స్వయంగా నిర్వహించారు. అనంతరం కళాశాల సిబ్బంది, విద్యార్థులందరికీ భోజనాన్ని అందిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణ శాంతియుతంగా, సేవామయం గా మారింది. ఆలూరు నారాయణమ్మ జీవితకాలం పాటు సేవా దృక్పథంతో జీవితాన్ని గడిపారు. సామాజిక సేవకు ప్రాముఖ్యత ఇచ్చిన ఆమె ఆత్మీయ స్మృతిలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు ప్రతి హృదయాన్ని తాకాయి. తల్లి ఆశయాలను కొనసాగిస్తూ, ప్రతి ఏడాది ఈ రోజు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని కళాశాల నిర్వాహకులు తెలిపారు.



## ప్రతి రైతు రిజిష్టర్ పూర్తి చేయించు కోవాలి.. ఏఓ అన్వేష్ కుమార్

శింగనమల,మేజర్ న్యూస్ : రైతు రిజిస్ట్రేషన్ కింద శింగనమల మండలంలో 2501 మంది రైతులు రిజిష్టర్ అయినట్లు మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు.రైతులందరు వారి రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసియించు కోవాలని ఆయన తెలియజేశారు.రైతు పట్టాదారు పాసు పుస్తకము, ఆధార్ కార్డుఆధార్ కార్డు కి లింక్ అయినా మొబైల్ నెంబర్ తీసుకొని వెళ్లి ఓటిపి ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.








## హంసాపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం లోని కొర్రకోడు పంచాయతీ హంసా పల్లి గ్రామం లో మండల వ్యవసాయ వ్యవసాయ అధికారి విజయకుమార్ ఆధ్వర్యంలోమంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గ్రామ రైతులకు తెలియచేసారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ.. రైతూసేవా కేంద్రాల ద్వారా రైతులకు విశిష్ట సంఖ్య ప్రాధాన్యత , మరియు నమోదును వేగవంతం చేయడం,రబీ2024 -25లో వేసిన వేరుశెనగ, వరి పంటలలో సమగ్ర సస్యరక్షణ మరియు మట్టి పరీక్షల ఆధారంగా సమగ్ర ఎరువుల యాజమాన్యం కంది సాగుచేసిన రైతుల నుండి పంట సేకరణ చేయడం జరిగిందని తెలిపారు. ఏపీఎంఐపీ ద్వారా అందుతున్న సూక్ష్మ సేద్య యూనిట్ల మంజరీ ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా అమలవుతున్న పశువుల షెడ్ల గురించీ గ్రామ రైతులతో చర్చించడం జరిగిందిఅని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు కిరణ్ కుమార్, కిషోర్, దేవేంద్ర, నరసింహులు మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఎంపీఈ ఓ సరస్వతి , గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వ్యాఖ్యలను ఖండించిన బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ సూచనల మేరకు నిన్న హిందూపురంలో జరిగిన సిపిఐ పార్టీ ఏర్పాటు చేసిన సదస్సులో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ భారత ప్రధాని నరేంద్ర మోడీ మతోన్మాదం విధానాలు అవలంబిస్తున్నారు అని అనడం తీవ్రంగా ఖండిస్తున్నా మని బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి తెలియజేశారు. సిపిఐ పార్టీ అవలంబిస్తున్న సిద్ధాంతాలు విధానాలు భారతదేశంలో చాలా రాష్ట్రాల్లో బెడిసి కొట్టింది ప్రజలకు మీ విధానాలు నచ్చకనే మిమ్మల్ని దూరం పెట్టడం జరిగిందనీ ఇప్పటికైనా మీ సిద్ధాంతాలు విధానాలను మార్చుకొని అనవసరంగా నిందలు వేయడం సరికాదు అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు భారతదేశంలో ఉన్న అన్ని మతాలకు అన్ని కులాలకు అందుతున్నాయనీ తెలిపారు. ఇందులో మీకు మతోన్మాదం ఎక్కడ కనిపించింది ఇప్పటికైనా మీ ప్రవర్తన మార్చుకొని తప్పుడు ప్రచారాలు మానుకొని ప్రజలు ఏమి కోరుకుంటున్నారో ఆ అంశాల పైన మీరు పోరాడితే మీ పార్టీకి ఎంతో కొంత మేలు చేసిన వారు అవుతారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజలందరూ భక్తి మార్గంలో మెలగాలి

### – శ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జియర్ స్వామి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రజలందరూ భక్తి మార్గంలో మెలుగుతూ మానవతా విలువలు పెంపొందించే విధంగా అందరూ మంచి మార్గంను అలవర్చుకోవాలని శ్రీ త్రిదండ అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలులో వారం రోజులపాటు జరుగుతున్న శ్రీరామ పూజల నిమిత్తం వెళ్లే మార్గంలో ధర్మవరమునకు విచ్చేసి, వాటి వివరాలను భక్తతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు, దేవతా కృష్ణమూర్తి, నాగానంద, పిన్ను ప్రసాదు భక్తాదులు స్వామివారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వాసవి గుడి భజన మందిరములో స్వామీజీ ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి భక్తాదులు ఆలపించిన భగవంతుని ఆలాపనలు, పాటలు మైమరిపించాయి. తదుపరి స్వామీజీ మాట్లాడుతూ దైవ ఆజ్ఞ లేనిదే మనిషి ఎటువంటి విజయం సాధించలేడని తెలిపారు. ప్రజలందరూ కూడా భక్తి మార్గంలో నడిచినప్పుడే మంచి జీవితం లభిస్తుందని, మనశ్శాంతి, చక్కటి ఆరోగ్యం లభిస్తుందన్నారు. మానవసేవే దైవ సేవగా భావించాలని, ధన, పేద అనే తేడా లేకుండా భగవంతుణ్ణి ఆరాధించాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు భగవంతుని పట్ల మక్కువగా ఉండే విధంగా అలవాటు చేయాలని, చదువుతోపాటు భగవద్గీత రామాయణం తదితర లాంటివి కూడా అలవాటు చేయాలని తెలిపారు. కర్నూలులో జరుగు శ్రీరామ పూజలకు అధిక సంఖ్యలో తరలిరావాలని ప్రజలకు, భక్తాదులకు పిలుపునిచ్చారు.

# 12వ పిఆర్సి కమిటీ నియమించాలి

### – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యంగా 12వ పిఆర్సి కమిటీ చైర్మన్ నియమించి ఉద్యోగ వర్గాలకు న్యాయం చేయాలని జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం పుట్టపర్తి ఎయిర్పోర్ట్ వద్దనున్న తాలూకా సంఘం కార్యాలయంలో పుట్టపర్తి తాలూకా ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై 2025 సంవత్సరానికి సంబంధించి రూపొందించిన ఉద్యోగ డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని, చాలాకాలంగా ఆలస్యమైన పిఆర్ సి చైర్మన్ ను సత్వరమే నియమించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వం చాలాకాలంగా అపరిష్కృతంగా వివిధ స్థాయిలో ఉన్న వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, ఐసిడిఎస్, పంచాయతీ, గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని, ఐ .ఆర్. ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న 3 డి. ఎ. ల్లో రెండు బియ్యలు ప్రకటించాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్మానించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిల చెల్లింపునకు. రూ. 6200 కోట్లు మంజూరు చేసినందుకు ఉద్యోగ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో తాలూకా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి బి వి రమణ, ఉపాధ్యక్షులు చంద్ర నాయక్, నాగ సురేష్, చంద్రకళ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంప్రసాద్, జాయింట్ సెక్రెటరీ రమణారెడ్డి భాస్కర్ రెడ్డి, మోహన్ కుమార్, కోశాధికారి నిరంజన్ రెడ్డి, లక్ష్మయ్య, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలి

### – ఎంపీలకు ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎం రవిశంకర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎం రవిశంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యులైన నాగరాజు, అంబికా లక్ష్మీనారాయణ, అరకు ఎంపీ తనుజారాణి తెలంగాణ ఎంపీలైన మల్లు రవి, రఘునందన్ రావులను వారి కార్యాలయాల్లో కలిసి వినతి పత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ దేశంలోని 60 కోట్ల ప్రజలు రోజుకు రెండు పూటలా భోజనం లేనివారు ఉన్నారని, ప్రశాంత్ కిషోర్ తెలిపిన సందర్భంలో ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ పాలసీ 2007 నుంచి ఉత్తరప్రదేశ్లోని మాయావతి ప్రభుత్వం అమలు చేసిందని, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఎం ఎస్ ఎం ఈ పాలసీలో 2019లో రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు.రెండు సంవత్సరాల క్రితం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఆదిత్యనాథ్ యోగి ఆధ్వర్యంలోని ప్రభుత్వం కూడా రిజర్వేషన్ పాలసీని క్యాబినెట్ రిజర్వేషన్ ద్వారా పాస్ చేసిందని గుర్తు చేశారు. గత సంవత్సరం కేంద్ర న్యాయ సామాజిక న్యాయ శాఖ మంత్రి శ్రీరామదాసు అతవాలే కూడా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు అన్నారు. ప్రస్తుత ప్రైవేటీకరణ కాలంలో క్లాస్ ఫోర్ ఉద్యోగాలు ఔట్సోర్సింగ్ ద్వారా కల్పించడం వల్ల ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు దూరమయ్యాయని, ఈ పరిస్థితులలో నాలుగో తరగతి ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు.దేశంలో ప్రస్తుతం రిజర్వేషన్లపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతూ ఏకాభిప్రాయం కూడా సాధ్యమవుతున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఎస్సీ ,ఎస్టీల సంక్షేమ గురించి కట్టుబడి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు.

# కంటికి కనిపించని ఆస్తి మేధో సంపత్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మేధో సంపత్తి అనేది కంటికి కనిపించని ఆస్తుల్లో భాగంగా ఉంటుందని ఎస్కే యూనివర్సిటీ అకాడమిక్ కన్సల్టెంట్, అడ్వకేట్ డిపార్ట్మెంట్ ఆఫ్ లా డాక్టర్ సయ్యద్ హుస్సేన్ సాహెబ్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాల ఐ ఐ సి ఆధ్వరంలో వన్డే వర్క్ షాప్ లో భాగంగా ప్రొటెక్టింగ్ ఇంటెలెక్చుల్ ప్రాపర్టీ రైట్స్ పై అవగాహన కల్పించడానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సాహెబ్ హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ మనుషులు తమ తెలివితేటలతో సృష్టించే ఆవిష్కరణ, సాహిత్య, కళాత్మక పని, డిజైన్లు, చిహ్నాలు (సింబల్స్), పేర్లు, చిత్రాలు (ఇమేజెస్) వంటివి ఈ జాబితాలో ఉంటాయని వీటికి వ్యక్తుల మనసు, తెలివితేటలు ప్రాణం పోస్తాయని తెలిపారు. వీటి సృష్టికి సంబంధించిన ఐడియాలు కంటికి కనిపించవని ఈ ఐడియాలనే మేధో సంపత్తి అంటారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్ లేదా మేధో సంపత్తి అనేది మనిషి తెలివితేటలకు సంబంధించిన ఆస్తిగా భావిస్తారన్నారు . వీటిపై లభించే హక్కులకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని మేధస్సు లేదా తెలివితేటల ద్వారా మనుషులు సృష్టించిన వస్తువులు, ఇతర



కష్టార్జితంపై అన్ని హక్కులు.. దాని సృష్టికర్తకే ఉంటాయని, దేశంలో చాలా రకాల మేధో సంపత్తి హక్కులు అమల్లో ఉన్నాయన్నారు. కాపీరైట్, పేటెంట్లు, ట్రేడ్మార్క్లు, ట్రేడ్ సీక్రెట్లు.. వంటివన్నీ ఈ విభాగంలో ఉంటాయన్నారు . ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాల చట్టాల్లో మేధో సంపత్తి హక్కులను చేర్చారు. న్యాయ వ్యవస్థల్లో దీనికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఏ.శ్రీనాథ్,వాణిజ్య విభాగంఅధ్యాపకులు టి.వినయ్ కుమార్,ఎం.పోతలయ్య,జీఎం.అనిల్ కుమార్,విశ్వతేజ, ఐ ఐ సి మెంబెర్ యస్.రిజ్వానా బేగం,ఇతర అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

మడకశిర, మేజర్ న్యూస్: మన రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన కాణిపాకం లో ఉన్న వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానమును మంగళవారం శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు కుమారునితో కలిసి దర్శించుకున్నారు. తొలతగా ఆలయ అర్చకులు వారికీ శాలువా కప్పి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు వారికి ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలను వారికీ అందజేశారు.



# జాతీయ రహదారి గొట్కూరు దగ్గర రోడ్డు ప్రమాదం...

**- బైకును ఢీ కొట్టిన కారు**

**- అక్కడికక్కడే మృతి చెందిన బైకు వాహనదారుడు..**



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని అనంతపురం బళ్ళారి జాతీయ రహదారిగోటుకూరు గ్రామం దగ్గర అనంతపురం నుండి రాకెట్ల గ్రామానికి చెందిన మదమంచి రఘు అనంతపురం నుండి గ్రామానికి బైక్ లో ప్రయాణిస్తుండగా గో టుకూరు గ్రామం సమీపంలోని గుర్తుతెలియని కారు వేగముగా ఢీకొనడంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందినట్లు రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు పోలీసులు సమాచారం తెలియజేశారు, బైకును ఢీ కొట్టిన కారు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు కూడేరు పోలీసులు తెలియజేశారు.

## ఆశా వర్కర్‌కు మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని మహిళా హెల్త్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ పద్మావతి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. సలకం చెరువు నుండి శింగనమలకు వ్యాక్సిన్ తీసుకొని వస్తుండగా చిన్నమట్లగొంది వద్ద ద్విచక్ర వాహనంపై నుండి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యంకోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. మరింత మెరుగైన వైద్యం అందించడానికి బెంగుళూరు ఆసుపత్రికి తరలించారు.మత్స్య కార్మికుల కుటుంబాలు వారి సంఘం పెద్దలు మానవతా దృక్పథంతో ఆశా కార్యకర్త మెరుగైన వైద్యం అందించడానికి ఆర్థిక సహాయం అందించారు.ఆశా వర్కర్ ని ఆదుకున్నందుకు మండల ఆశా వర్కర్లు మత్స్య కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు టిడిపి విస్తృత స్థాయి సదస్సు

**- హాజరవుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్**

ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని చెన్నకేశవపురం నందుగల టిడిపి కార్యాలయం నందు బుధవారం నియోజకవర్గ విస్తృతస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు పేర్కొన్నారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల ననుసరించి తెదేపా జాతీయ అధ్యక్షులు, రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో,ప్రతి బుధవారం తెదేపా కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానంగా కార్యకర్తలు నాయకుల సమస్యలను చర్చించడంతోపాటు, గ్రామ,వార్డు, మండల,పట్టణ స్థాయిల్లో సమస్యలపై సమావేశంలో చర్చించి నియోజకవర్గ స్థాయిలో తీర్మానం చేసి రాష్ట్ర పార్టీకి నివేదించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారం కోసం పంపడం జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు ధర్మవరం పట్టణం ఎర్రగుంట సర్కిల్లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జరిగే ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి పట్టణ అధ్యక్షులు పరిసె సుధాకర్ పిలుపునిచ్చారు.

## కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పెద్దవడుగూరు మండల కేంద్రంలోని కేజీబీవీలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఉష తెలియజేశారు. దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలన్నారు. 6వ తరగతిలో 40 సీట్లు,ఇంటర్ ఎంపీసీ 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలియజేశారు. ఏప్రిల్ 11 వరకు దరఖాస్తు చేసుకొనేందుకు అవకాశం ఉందన్నారు.అనాథలు, బడి బయటి పిల్లలు, డ్రాప్ అవుట్స్ విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ, బిపిఎల్ బాలికలు అర్హులని అన్నారు. ఆన్లైన్లో వచ్చిన ధరఖాస్తులను మాత్రమే పరిగనింపబడతాయని ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందిస్తామని తెలియజేశారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు

**- విందుఏర్పాటుచేసిన బెల్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ఎండి ఏటూరు చంద్రశేఖర్**



తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని తేరు బజార్లో రెండు కొళాయిల వద్ద ఉన్న జుమ్మా మస్జీద్ లో పవిత్ర రంజాన్ మాసంలో రోజాలో ఉండే ముస్లిం సోదరులకు బెల్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఎం.డి ఏటూరు చంద్రశేఖర్ ఇఫ్తార్ విందును మంగళవారం ఏర్పాటు చేశారు. దాదాపు 5 వందల మంది వరకు ఈ ఇఫ్తార్ విందును పాల్గొన్నారు. విందు అనంతరం బెల్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఎం.డి ఏటూరు చంద్రశేఖర్, రాకెట్ల రమేష్ కుటుంబం ఆయన వ్యాపారలు బాగా జరగాలని ముస్లిం లు అల్లా కు ప్రార్థనలు నిర్వహించరు.ముస్లింలకు చంద్రశేఖర్, కుమారుడు సాత్విక్ స్వయాన వడ్డించడం సంతోషంగా ఉందని చంద్రశేఖర్ తెలియజేశారు.ఈ కార్యక్రమమంలో సత్తి, రవి కుమార్, రమేష్, మహేష్, సుబ్బు, సిక్కు తదితరులు పాల్గొన్నారు.

# 31న చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహోత్సవం

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవమైన చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహోత్సవాన్ని మార్చి 31, సోమవారం రాత్రి నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షులు డిసి ఈశ్వరయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమాలను తిలకించడానికి వివిధ జిల్లాల నుండి కూడా వస్తారని అందుకోసం స్థానిక పోలీస్ స్టేషన్ లో అర్జీ ఇచ్చి పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు, మాజీ సర్పంచు డీసి ఈశ్వరయ్య మాట్లాడుతూ గ్రామ దేవత, తొగటవీర క్షత్రియుల ఇలవేల్పు గా వెలుగొందుతున్న శ్రీ చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతుల మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా ప్రత్యేక అలంకరణలతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. భక్తాదులకు అన్ని సౌకర్యాలను



ఏర్పాటు చేస్తూ ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి సంఘం కమిటీ సభ్యులు ఉన్నారు.

# ఎస్టీ కాలనీలో విద్యుత్ వైర్లు తొలగింపుకు ప్రయత్నం

**- విద్యుత్ అధికారులకు ఎస్సీ ఎస్టీ గ్రామస్తులకు వాగ్వివాదం - పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వైనం**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ధర్మపురి గ్రామములోని మిస్టరీ కాలనీలో విద్యుత్ బిల్లు అధికంగా ఆ గ్రామస్తులు లోని 40 మందికి పదివేల నుంచి 30 వేల వరకు రావడంతో, డబ్బులు కట్టలేకపోవడంతో రూరల్ ఏఈ జానకిరామయ్య ఉన్నతాధి అధికారుల ఆదేశాల మేరకు లైన్మెన్ వారి సిబ్బంది, విద్యుత్ వైర్లు తొలగించేందుకు ప్రయత్నం చేశారు. దీంతో లైన్మెన్ తదితర సిబ్బంది మాట్లాడుతూ ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఆదేశాల మేరకే తాము రావడం జరిగిందని మీరు వేల కొలది డబ్బులు గత పది సంవత్సరాలుగా కట్టడం లేదని తెలిపారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఎస్సీ ఎస్టీ వారికి 200 యూనిట్లు మాత్రమే ఉచితంగా జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కానీ అనేక సంవత్సరాలుగా మీరు విద్యుత్ శాఖకు డబ్బులు కట్టకపోవడంతోనే తాము విద్యుత్ వైర్లను తొలగించేందుకు రావడం జరిగిందని తెలిపారు. నీతో గ్రామస్తులు విద్యుత్ అధికారులతో సిబ్బందితో వాగ్వివాదం చోటుచేసుకుంది. ఫోన్ ఎక్కిన విద్యుత్ సిబ్బందిని బాధితులు అడ్డుకున్నారు. చివరకు విద్యుత్తు అధికారులు రూరల్ పోలీసులకు సమాచారం అందించిగా, హుటా హుటిన రూరల్ పోలీసులు చేరుకొని ప్రభుత్వ ఉద్యోగులను అడ్డుకోవడం సరికాదని, నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కానీ బాధితులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా 200 యూనిట్లు కు పైగా వాడిన వారందరికీ నెల నెల కట్టమని చెప్పి ఉంటే బాగుండేదని, ఇప్పటికిప్పుడే వేలకొలది డబ్బులు కట్టమని, లేకపోతే విద్యుత్ వైర్లు తొలగిస్తామని చెప్పడం,



బెదిరించడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. ప్రభుత్వమే ఎస్సీ ఎస్టీలకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి, అదనంగా వాడడం తప్పైనా, నెలవారీగా ఎందుకు వసూలు చేయలేకపోయినారని అధికారులను వారు ఇందుకు స్పందించిన రూరల్ ఏఈ జానకి రామయ్య మాట్లాడుతూ తమ లైన్మెన్లు గత కొన్ని సంవత్సరాలుగా చెబుతూనే ఉన్నారని, నిర్లక్ష్యంతో కట్టలేకపోవడంతో, విద్యుత్ ఎస్సీ ఆదేశాల మేరకే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. అసలే కరువుకాలం తినడానికి తిండి కూడా చాలా ఇబ్బందిగా ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తదుపరి విద్యుత్ శాఖ అధికారులు పోలీసులు బాధితులతో సమన్వయంతో మాట్లాడి నచ్చ చెప్పారు. ఏప్రిల్ 10వ తేదీ లోపల కొంత మొత్తం కడుతామని బాధితులు తెలపడంతో విద్యుత్ శాఖ అధికారులు రూరల్ పోలీసులు వెనుతిరిగి వెళ్లారు.

## ఉపాధిహామి పనులపై ఎమ్మెల్యే శ్రావణిశ్రీకి వినతిపత్రం

పుట్లూరు,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి బిజేపి నాయకులు వినతి పత్రం అందించారు. అనంతపురం జిల్లా అత్యల్ప వర్షపాతం నమోదు అవుతున్న జిల్లాగా పేరుంది.అటువంటి జిల్లాలోని శింగనమల నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం కింద నిధులు, విధులు సక్రమంగా వినియోగించాలని కోరారు. ఉపాధి హామీ పనులు కొండ ప్రాంతాల్లో కాకుండా, హెచ్.ఎల్.సి కాలువ పూడికలు తీసివేత,చెరువులో పూడిక తీసివేతలు, రైతుల వ్యవసాయ పొలంలో రాళ్లు తీసివేయడం , గట్లు శుభ్రం చేయడం, ఊర్లో ఉన్న జంగిల్స్ శుభ్రం చేయడం, స్కూలు శుభ్రం చేయడం వంటి పనులకు ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వేసవి కాలంలో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ యస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచేలా మండల అధికారులు,ఎంపీడీఓ, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ నాయకులు రామచంద్రా రెడ్డి,సుబ్బయ్య,రామిరెడ్డి, నరసింహారెడ్డి,రమేష్,బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు**

**- కులవృత్తుల వారికి అండగా కూటమి ప్రభుత్వం**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పీఎం విశ్వకర్మ యువజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు పేర్కొన్నారు. మంగళవారం తన వ్యక్తిగత కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సూచనల మేరకు పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దానిని మరింత ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా మహిళా సంఘాల పార్టీల ద్వారా, తెలుగుదేశం నాయకులు కార్యకర్తల ద్వారా పథకాన్ని వివరించి దానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. అలాగే ఈ పథకంలో 18 రకాల కుల వృత్తులకు ట్రైనింగ్ ను ఇచ్చి వారికి రోజువారి కూలీ 500 రూపాయలు ఇస్తూ వారికి రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ టీం పవన్ కుమార్, సుధాకర్ , మహిళా సంఘాల ఆర్పీలు, మహిళా నాయకురాలు గౌరీ, పద్మావతి, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలకు అన్నదానం

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో మంగళ వారం గర్భిణీలకు అన్నదానం చేశారు. తొగటవీర క్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల చివరి మంగళవారం అన్నదానం చేస్తూన్నారు. తొగటవీర క్షత్రీయ సంఘం సభ్యులు, ఇందులో భాగంగా అద్యక్షుడు, మాస్టర్ వీవర్ సిసి హరిదాస్ ఆధ్వర్యంలో పాత్రికేయులు జగదీష్ తన జన్మదినం కు ముందస్తుగా గర్భిణీలకు అన్నదానం చేశారు. ప్రభుత్వ వైద్యులు ఓంకార్, సిహెచ్ ఓ రవీంద్ర సమక్షంలో జగదీష్ దంపతులు, సిసి హరిదాస్ దంపతులు గర్భిణీలకు భోజనం వడ్డించారు. అమ్మలు బలంగా ఉంటే, రాబోయే తరం ఆరోగ్యంగా ఉంటుందనే సంకల్పంతో తొగటవీర క్షత్రీయ సంఘం ఈ కార్యం మొదలు పెట్టింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పూజారీ ఈశ్వరయ్య, జ్యోతి సంఘం సభ్యుడు శీనా, బండ శివా, గూడురు రమేష్, సిఎన్ సురెష్, ఎగువింటి రామాంజి,రంగన ఉపేంద్ర, రంగన రవీ, రంగన గోపాల్, గట్టు మహేంద్ర, దామొదర్, పూజారి గోపాల్ తదితరులు పాల్గోన్నారు.

## రేషన్ డీలర్లు అసోసియేషన్ అధ్యక్షుడిగా కన్నారెడ్డి ఏకగ్రీవం



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల రేషన్ షాప్ డీలర్లు అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మందలపల్లి కన్నారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కన్నారెడ్డి మాట్లాడుతూ మండలంలోని చౌకదుకాణాల డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, తనపై ఎంతో నమ్మకంతో మండల డీలర్లు అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కన్నారెడ్డి గోరంట్ల మండల ప్రభుత్వ చౌక ధాన్యపు దుకాణాల అధ్యక్షుడిగా మందలపల్లి టిడిపి సీనియర్ నాయకులు కన్నా రెడ్డిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పూలమాలలు వేసి శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోల డీలర్లు కలిగిరి చెన్నారెడ్డి, అజంతుల్లా, నరేంద్ర రాయల్, కృష్ణారెడ్డి, చిలమత్తూరు వెంకటేష్, రమేష్, మాయకుంట్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు

### – రవణం స్వామి నాయుడు, భవాని రవికుమార్ ఆదేశాల మేరకు సేవా కార్యక్రమాలు...

### మహిళ నిరాశ్రయుల ఆశ్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు అనంతపురం నగరంలో అట్టహాసంగా జరుగుతున్నాయి. అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామి నాయుడు ఆదేశాల మేరకు.. రాష్ట్ర చిరంజీవి యువత భవాని రవికుమార్ సూచనల మేరకు రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం స్థానిక కమలానగర్ లోని మహిళ నిరాశ్రయుల ఆశ్రమంలో ఇమామ్ హుస్సేన్, అక్కిరాజు సాగర్, వరుణ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. రామ్ చరణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని వృద్ధులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో సీనియర్ చిరంజీవి అభిమానులు చంద్రమౌళి, షామీర్, సురేష్, రామ్ చరణ్ అభిమానులు అంబేద్కర్ నగర్ నాగేంద్ర, భార్గవ్, శేషాద్రి, కృష్ణ కిషోర్, భాష, వంశి జగదీష్ శివారెడ్డి పాల్గొన్నారు.



# బాబా శత జయంతి వేడుకలపై సమీక్షలు ఎక్కడ..?

### – రెండు సమీక్షలతో మమ అనిపించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు..!

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు ఈ ఏడాది ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో వైభవంగా నిర్వహించడానికి సత్యసాయి ట్రస్ట్ వర్గాలు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తుండగా, అదే స్థాయిలో జిల్లా కేంద్రమైన పుట్టపర్తి తో పాటు పరిసర ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా జయంతి వేడుకలు ఆర్భాటంగా నిర్వహిస్తామని పేర్కొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు రెండు సమీక్షలతో మమ అనిపించారు. ఈ ఏడాది నవంబర్ మాసంలో జరిగే శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలకు ప్రపంచంలోని పలు దేశాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని భావించిన అధికార యంత్రాంగం అందుకు సంబంధించి ఏర్పాట్లను ఇప్పటినుంచే ప్రారంభించాలని పేర్కొంటూ జనవరి,ఫిబ్రవరి మాసంలో రెండు సమీక్షలు నిర్వహించారు. శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షలకు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర తోపాటు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా రహదారుల నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ మరమ్మత్తు పనులు, పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాలలో సిమెంటు రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యం లాంటి పనులు ముందుగా చేపట్టాలని కోరుకుంటూ రెండు సమీక్షలు నిర్వహించి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ప్రజాప్రతినిధులు సూచించారు. ఫిబ్రవరి 15వ తేదీ చివరిగా సమావేశం నిర్వహించిన అధికారులు జయంతి వేడుకలకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి అంశాలపై సమీక్షలకు ప్రయత్నించకపోవడం గమనార్హం. ప్రతి 15 రోజులకు ఒకసారి శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలకు సంబంధించి సమీక్షలు నిర్వహిద్దామని పేర్కొన్న అధికారులు-ప్రజా ప్రతినిధులు వాటిపై దృష్టి సాధించడం మరచిపోయారు.

మరో ఏడు నెలల్లో జయంతి వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటివరకు అభివృద్ధి విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. రెండు సమీక్షలు నిర్వహించిన అధికారులు-ప్రజా ప్రతినిధులు అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారే తప్ప అందుకు సంబంధించి కార్యాచరణ చేపట్టకపోవడం గమనార్హం. పుట్టపర్తి పట్టణంలోని పలు వీధులలో భూగర్భ డ్రైనేజీ నుంచి మ్యాన్ హోల్ ద్వారా మురికి నీరు పొంగి రహదారులపై ప్రవహిస్తోంది. డ్రైనేజీ పునరుద్ధరణకు ప్రణాళికతో మరమ్మత్తు పనులు చేపడతామని ప్రజా ప్రతినిధులు పేర్కొంటున్నారే తప్ప వాటి పునరుద్ధరణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

# కూటమి పాలనలో మైనార్టీలకు చేసింది శూన్యం

### – నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ 10 నెలల పాలనలో ముస్లిం మైనారిటీలకు చేసింది శూన్యమని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఓట్ల కోసం ముస్లిం మైనారిటీలకు అనేక హామీలను గుప్పించారన్నారు. అధికారంలోకి వస్తే ముస్లిం మైనారిటీలకు రూ.5 లక్షల లోన్ లు ఇస్తామన్నారని మరి అధికారంలోకి వచ్చారు కదా ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. అదే విధంగా హజ్ యాత్రకు లక్ష రూపాయల సాయం,దుల్హాన్ పథకం ద్వారా వివాహాలకు రూ.లక్ష ఆర్థిక సాయం హామీలు ఎందుకు అమలు కావడం లేదని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం 6 నెలల బకాయిలు మాత్రమే చెల్లించారని మిగిలినది మళ్ళీ రంజాన్ కు ఇస్తారా అన్నారు.అదే విధంగా వైసీపీ పాలనలో రాష్ట్రం నుండి హజ్ యాత్ర కు వెళ్లేందుకు విజయవాడ నుండి ఎంభార్గేషన్ పాయింటు ఏర్పాటు చేయిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్చి 18 న విజయవాడ నుండి హజ్ యాత్రకు వెళ్లే అవకాశం లేకుండా ఎంభార్గేషన్ పాయింటు తొలగిస్తూ జీఓ ఇచ్చినా రాష్ట్రంలోని కూటమి నేతలు కానీ టీడీపీలోని మైనార్టీలు కానీ దానిని కొనసాగించే కనీస ప్రయత్నం కూడా చేయలేదని విమర్శించారు. ప్రతి ముస్లిం జీవితంలో ఒక్కసారి అయినా హజ్ యాత్రకు వెళ్ళాలి అన్నది వారి కళ అని ఆ కళను సాకారం చేసేందుకు విజయవాడలో ఎంభార్గేషన్ పాయింటు ఏర్పాటు వల్ల ఒక్కో హజ్ యాత్రికులకు రూ.83 వేలు అదనపు భారం పడుతుంటే ఆ భారం భరించాలని నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్రం దృష్టికి తీసుకువెళ్లినా కేంద్రం స్పందించకున్నా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 24 గం. లలో రూ.14.51 కోట్లు నిధులు విడుదల చేసి మైనార్టీల పట్ల తమకున్న ఆప్యాయత చాటుకున్నారన్నారు. నేడు కూటమి పాలనలో మాటలు తప్పా మైనార్టీలకు చేసింది ఏమి లేదన్నారు.అదే విధంగా మసీదుల మరమ్మతులు నిధులు ఇస్తామంటూ మాటలు చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.విదేశీ విద్య పథకంలో ఒక్క విద్యార్థి విదేశాలకు వెళ్ళలేదని, రంజాన్ సమీపిస్తున్నా రంజాన్ తోఫా ఊసేలేదని విమర్శించారు.గత వైసీపీ పాలనలో జిల్లాకు ఇఫ్తార్ విందుకు రూ.5 లక్షలు కేటాయిస్తే నేడు రూ.3.5 లక్షలు మాత్రమే కేటాయించారని నిధులు పెంచాల్సింది పోయి తగ్గించడంలోనే ముస్లింల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలియచేస్తోందన్నారు.పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాలని,కూటమి ప్రభుత్వం ప్రజాల వైపో ఎన్డిఏ వైపో చూడాలని రాష్టంలోని ముస్లిం మైనారిటీలంతా చుస్తున్నారన్నారు.ఇప్పటికైనా ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని ఆయన సూచించారు.

## మెగా డీఎస్సీ అభ్యర్ధులకు ఆన్‌లైన్ లింక్ ద్వారా ఉచిత శిక్షణ

### –బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు సుమన జయంతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా వ్యాప్తంగా మెగా డీఎస్సీ పరీక్షలు రాయనున్న బిసి అభ్యర్థులకు ఆన్-లైన్ లింక్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు సుమన జయంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ (టిచర్ ఏలిజిబిలిటి టెస్ట్) పరీక్షలో అర్హత సాదించిన అనంతపురము జిల్లా వాసులకు మాత్రమే బి.సి, ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి మాత్రమే అర్హులని, వారి నుండే ఉచిత ఆన్-లైన్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. టెట్ పరీక్షల మార్కుల ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

మెగా డి.యస్.సి. ఆన్-లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేయు అభ్యర్థులు టెట్ (టిచర్ ఏలిజిబిలిటి టెస్ట్) పరీక్షలో అర్హత సాదించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము ఆధార్ కార్డు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జతపరచి జిల్లా కలెక్టరు కార్యాలయం సమీపంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని బి.సి. స్టడీ సర్కిల్ సంచాలకులు బి.సుమన జయంతి తెలియజేశారు.

## వారిది చారిటబుల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూ పురం వారధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 91వ కార్యక్రమం సాయి సదన్ ప్రేమ సదన్ నందు పిల్లల కు పదివేల రూపాయల విలువ చేసి స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు రాకేష్ కుమారుడు రిషబ్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు నిమ్మకాయల రాము తెలియజేశారు. ట్రస్ట్ సభ్యులు భగవాన్ శ్రీ సత్య సాయి ఆశీస్సులు ఎల్లప్పుడూ రిషబ్ కు ఉండాలని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ముమ్మందు కూడా విద్యార్థులకు పేద క్రీడాకారులకు నిస్సహాయులకు ట్రస్ట్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారధి చారిటబుల్ సేవ ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్ మంజునాథ్ పవన్ లోకేష్ పాల్గొన్నారు.



## శక్తి యాప్‌పై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న బృందాలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:శ్రీ సత్య సాయి జిల్లాలో శక్తి యాప్ బృందాలు మహిళల బాలికల భద్రత కొరకు ప్రవేశపెట్టిన శక్తి యాప్ పై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు . మంగళవారం జిల్లా వ్యాప్తంగా మహిళలకు బాలికలకు శక్తి యాప్ డౌన్లోడ్ పై శక్తి బృందాలు విస్తృతంగా అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో మహిళలు శక్తి యాప్ వినియోగించుకోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం మహిళా పియస్ డిఎస్పీ ఆదినారాయణ ,పర్యవేక్షణలో శక్తి బృందా కళాశాల విద్యార్థినులకు మహిళలకు ,శక్తి యాప్ పై అవగాహన కల్పించారు.ప్రతీ మహిళ శక్తి యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వారి మొబైల్ కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమాయాల్లో మొబైల్ ను 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుందన్నారు. దగ్గర్లోని పోలీసులు 5 నిమిషాల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని వెల్లడించారు. అంతేకాకుండా ఈ యాప్ లో ఇంట్లో నుంచే ఫిర్యాదు చేయవచ్చున్నారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. శక్తి టీం యొక్క పనితీరు, శక్తి %ూూూ% యాప్ యొక్క ఉపయోగాలు, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్, డయల్ 112, 181, చైల్డ్ లైన్ 1098 , సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెం 1930 యొక్క ఉపయోగాలు ,జరుగుతున్న మోసాలు, సోషల్ మీడియా ప్రభావం, మొదలైన విషయాల పై అవగాహన కల్పించారు.

## నగరంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వేసవి కాలం ప్రారంభం కావడంతో నగరంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పెడుతున్నారని, వెంటనే నగరంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను , కూటమి నాయకులను గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి. మల్లికార్జున నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.నగర ప్రజల నుండి ఇంటి పన్ను, నీటి పన్ను చెత్త పన్ను, ఇలాంటివి ఎన్నో పన్నులు వసూలు చేస్తున్న నగరపాలక సంస్థ అధికారులు ప్రజలకు కనీసం తాగునీటిని తీర్చే పరిస్థితులలో లేరా అని ప్రశ్నించారు. నగరంలో వెంటనే చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహం తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కరువుకు నిలువు అయినటువంటి అనంతపురం ఉమ్మడి జిల్లాలో సాగు నీటి కి రైతులు ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాలని, నిలిపివేసిన హంద్రీనీవా కాలువ కు నీరు వెంటనే విడుదల చేయాలని మల్లికార్జున నాయక్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా పరిషత్ ఎదుట ధర్నా...

**– ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ రాయల్, సిరాజుద్దీన్**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించని పక్షంలో జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ రాయల్, ఎస్ సిరాజుద్దీన్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది ఉపాధ్యాయుల నుండి వస్తున్న వ్యక్తిగత సామూహిక సమస్యల పరిష్కార నిమిత్తం ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ రాయల్, ఎస్ సిరాజుద్దీన్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, జిల్లా పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డిలు జిల్లా పరిషత్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ప్రధానమైన నాలుగు సమస్యలను గతంలోనే ఏపీటీఎఫ్ జిల్లా శాఖ పలుమార్లు జిల్లా పరిషత్ కార్యాలయ అధికారులు దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నారు. అయినప్పటికీ పరిష్కారం కాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని సిరాజుద్దీన్ హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ నరేష్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ గోరంట్ల శ్రీనివాసులు ఈశ్వరయ్య తిప్పేస్వామి శ్రీనివాసులు హిమగిరి ప్రసాద్ ఓబులేసు ఆంజనేయులు హనుమంతు రామ్మూర్తి మహేష్ రంగనాయుడు లక్ష్మణ్ సుహేల్ మన్సూర్ నారాయణస్వామి పాల్గొన్నారు.



# పోరాటాల ద్వారా ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుంటాం

**– ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: పోరాటాల ద్వారానే ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుంటామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న గ్రామీణ కష్టజీవులు, పేదల వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఉందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, అనంతపురం సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పేదలు పోరాడి సాధించుకున్న చట్టాలను కాలరాస్తోన్నదన్నారు. వ్యవసాయ కార్మిక, యువజన,విద్యార్థి,మహిళ ల హక్కులను నిర్వీర్యం చేస్తోందన్నారు. ఐచంద్రబాబు నాయుడు పి4 విదానం అని చెప్తూ సంక్షేమ పథకాలను ఇవ్వకుండా దాటువేయడానికి పథకం వేశారన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా దాటవేస్తున్నాడన్నారు. భూ సమస్యలు,ఉపాధి హామీ, ఇళ్ల స్థలాల సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత నిర్వీర్యం చేసి నీరుగారుస్తున్నారని అన్నారు. కేంద్ర బడ్జెట్లో 4 లక్షల60 వేల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉంటే, కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, కేంద్ర ప్రభుత్వం గ్రామీణ కష్టజీవుల పట్ల వ్యతిరేక ధోరణి కనపడుతోందని అన్నారు. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి



శాఖామంత్రి పవన్ కళ్యాణ్ ఫారం పాండ్స్ ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చేస్తామని చెబుతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎవ్వరు కూడా ఫారం పాండ్స్ తవ్వుకోవడానికి ఇష్టపడట్లేదని, పవన్ కళ్యాణ్ ఈ విషయం గుర్తించాలని అన్నారు . ఉపాధి హామీ చట్టాన్ని పోరాటాల ద్వారా రక్షించుకుంటామని ఆయన అన్నారు. ఉపాధి హామీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ ఆధిపత్య ధోరణి పెరుగుతున్నదని అన్నారు. రాయలసీమ జిల్లాల్లో లక్షలాదిమంది గ్రామీణ కష్టజీవులు వలసలు వెళ్లినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ఉపాధి హామీ చట్టం రక్షణకు రాష్ట్రవ్యాప్త కార్యక్రమాన్ని రూపకల్పన చేస్తున్నామని ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను కూడా ఆహ్వానిస్తామని ఆయన తెలియజేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం పేదల సంఘమని పేదల సమస్యలపై అహర్నిశలు కష్టపడి పని చేసి పేదవారి మన్ననలు పొందాలని కోరారు. . ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షులు తోపుకిష్టప్ప, అనంతపురం జిల్లా అధ్యక్షులు బి రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి పెద్దయ్య, నబి రసూల్ భూపేష్ కే రాధాకృష్ణ, పండుగోలమని, కదిరప్ప, బాలస్వామి, చెనరాయుడు, దేవేంద్ర, వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నార్పలలో పర్యటించిన డీఎస్పీ వెంకటేశ్వర్లు

**– ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు...డీఎస్పీ వెంకటేశ్వర్లు**





నార్పల,మేజర్ న్యూస్ :నార్పల మండల కేంద్రంలో ప్రధాన రహదారులలో వ్యాపారస్తులు,దుకాణదారులు,బ్యాంకు ఎదుట ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలియజేశారు. శింగనమల సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో నార్పల మండల కేంద్రంలోని ప్రధాన రహదారులను డీఎస్పీ పరిశీలించారు. దుకాణాల ఎదుట,దుకాణాల ముందర, వ్యాపార సముదాయాల ముందు, బ్యాంకుల వద్ద బైకులు, తోపుడు బండ్లు రహదారికి అడ్డంగా పెట్టి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు. ట్రాఫిక్ ఇబ్బంది కలిగించే వాహనాలు తోపుడుబండ్లను పక్కకు పంపించడం జరిగింది.నార్పల ఎస్ఐ సాగర్, శింగనమల ఎస్ఐ విజయ్ కుమార్, గార్లదిన్నె ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో రోడ్డుకు అడ్డంగా వున్న అంగళు ళ్ళ,తోపుడు బండ్లు,బైకులను ప్రక్కకు పంపించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నార్పల అభివృద్ధి చెందుతున్న మేజర్ పంచాయతీగా ఉందని ఇక్కడ ట్రాఫిక్ అంతరాయం కలిగించే వ్యాపార సముదాయాలు వారు తగు చర్యలు తీసుకోవాలని,వ్యాపార సముదాయాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించుకోవాలని తెలియజేశారు. ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే అటువంటి వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రధాన రహదారులలో పోవాలంటే వాహన దారులకు తీవ్ర ఇబ్బంది కరంగా మారిందని పలు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. నార్పల మెయిన్ రోడ్డు, గూగూడు రోడ్డు,సంత మార్కెట్ లో రోడ్డుకు అడ్డంగా పెట్టిన ద్విచక్ర వాహనాలను తోపుడు బండ్లను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సహకరించాలని స్థానిక దుకాణదారులను కోరారు.

ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ సమీపంలో ద్విచక్ర వాహనాలు ఎక్కువగా ఉంచడంతో ట్రాఫిక్ సమస్య అధికమవుతోందని రోడ్డుకు అడ్డంగా పెట్టిన పలు ద్విచక్ర వాహనాల ప్లగ్గులను తొలగించారు. స్టేట్ బ్యాంక్ మేనేజర్ తో డిఎస్పి, సీఐ ప్రత్యేకంగా మాట్లాడి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు.